వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 9, ఏప్రిల్ 2025
16 పేజీలు



## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలి



16లో.. జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

- వరి పొల్లాలలో కన్నీటి పర్యంతమవుతున్న రైతులు...
- ఈదురుగాలుల బీభత్సంతో నేలకొరిగిన అరటి తోట..
- 6 లక్షలు పంట నష్టమని కన్నీళ్లు పెట్టుకున్న బాధిత రైతులు...
- ఇంటి పైకప్పు లేచిపోయి రోడ్డున పడ్డ కుటుంబాలు...
- నేలరాలిన మామిడి కాయలు...
- వడగండ్ల వాన కడగండ్లు మిగిల్చిందని మామిడి రైతుల రోదన..
- ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతుల వేడుకోలు..
- దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం...
- పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు...
- రైతులెవరు ఆందోళన చెందవద్దన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...

# కడగండ్లు మిగిల్చిన... వడగండ్లు...



2 లో..





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :**
జిల్లాలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం, మంగళవారం సాయంత్రం అకస్మాత్తుగా గాలివాన, పిడుగులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. అత్యధికంగా మంగపేట,గోవిందరావుపేట, తాడువాయి, వెంకటాపూర్ మండలాలలో ఈ వర్షానికి పంటలకు, సాధారణ గృహాలకు అధిక నష్టం జరిగింది.అకస్మాత్తుగా కురిసిన ఈ వాన వల్ల వరి, అరటి, మామిడి వంటి పంటలకి తీవ్ర నష్టం వాటిల్లింది.పూరి గుడిసెలు, రేకులతో కూడిన ఇండ్లకు పెను నష్టం వాటిల్లింది.రేకులు ఇళ్లపై నుండి గాలికి లేచి దూరంగా పడిపోయి పగిలిపోయాయి. అనేక చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోయి కొన్ని గ్రామాలు అంధకారంలో కొట్టుమిట్టాడాయి.

2 లో..



2 లో..

# గులామ్ గిరికి రెడీనా

## కడియం పల్లా కు సవాల్..

హన్మకొండ బ్యూరో. ఏప్రిల్ 8.ప్రభాత వార్త : పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజయ్య లు సాక్ష్యాలు, ఆధారాలతో నిరూపిస్తే వాళ్ళ ఇళ్లల్లో గులాంగా పని చేస్తా ,నిరూపించలేకపోతే వాళ్ళు నా ఇంట్లో గులాంగా పని చేయాలి అని సవాలు చేశారు. నాపై చేస్తున్న భూ ఆక్రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్న. బిఆరఎస్ పార్టీ దిన పత్రిక, టీవీ ఛానల్ ఆధారాలు లేకుండా అసత్యాలు ప్రచారం చేస్తోంది అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అన్నారు.

2 లో..



# భానుడి.. భగభగ...

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:
భానుడి భగభగలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నిప్పుల కుంపటిని తలపిస్తోంది. గత నాలుగు రోజుల నుంచీ క్రమక్రమంగా సూర్యప్రతాపం పెరుగుతోంది. వీస్తున్న గాలులతో వేడి తీవ్రమవుతోంది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం దాదాపు 5 గంటల వరకు మండలాలు, పట్టణంలోని ప్రధాన రహదారులు సైతం నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా గరిష్టంగా 38 డిగ్రీలు..కనిష్ఠంగా 28 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందనే చెప్పుకోవచ్చు. రానున్న నాలుగైదు రోజుల్లో రెండు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. ఏప్రిల్ లో ఎండలు మండిపోతున్నాయంటే మే నెలలో పరిస్థితిపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఏప్రిల్ మూడు నాలుగు వారాల్లో ఎండలు ఎక్కువై మే మధ్యలో అధికమవుతాయి.

- వడగాల్పులతో ఉక్కిరి బిక్కిరి...
- ఉక్కబోతతో ప్రజలు సతమతం..
- రాత్రి 7 గంటలైనా తగ్గని వేడి..
- మధ్యాహ్నం రోడ్లన్నీ నిర్మానుష్యం..
- జిల్లాలో 38 డిగ్రీల సగటు ఉష్ణోగ్రతలు నమోదు..!
- ఇంకా పెరిగే అవకాశముందంటున్న వాతావరణశాఖ..

# కడగండ్లు మిగిల్చిన... వడగండ్లు...

మొదటిపేజీ తరువాయి

### ఈదురు గాలుల బీభత్సంతో నేలకొరిగిన అరటి తోట..

వెంకటాపూర్ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం వీచిన బలమైన ఈదురు గాలులతో అరటి పంటకు తీవ్రనష్టం వాటిల్లింది.మండల కేంద్రానికి చెందిన పిట్టల సురేష్,నారాయణలకు సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో వేసిన అరటి పంట ఈదురు గాలులకు నేల కూలాయి.అరటి గెలలు పక్వానికి రాకముందే నేలకొరిగి పోవడంతో తీవ్రనష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.తాము మూడు ఎకరాల్లో అరటి తోట సాగు చేస్తున్నారని,ఇంకో 30 రోజుల్లో చేతుకొచ్చే అరటి గెలలు నేలకొరగడంతో తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని రైతులు కన్నీరు పెట్టుకున్నారు. మంత్రి సీతక్క కరుణించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అరటి తోటను సందర్శించి రిపోర్టు పంపి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతులు వేడుకున్నారు.



### గోవిందరావుపేట మండలంలో గాలివాన బీభత్సం..

ఈదురు గాలులు, వడగండ్ల వాన బీభత్సానికి గోవిందరావుపేట మండలం చిగురుటాకుల వణికింది.ప్రకృతి కన్నెర్ర చేసిన ఈ ఘటనలో పసర,అభ్యుదయ కాలనీ, మెద్దులగూడెం, కర్లపల్లి, లక్ష్మీ మ్రపురం, పసర ఎస్సీ కాలనీలో, టపా మంచా ప్రాజెక్ట్ నగర్, గ్రామాలలో విద్యుత్ స్తంభాలపై చెట్లు పడడంతో, పసర లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచంద్రయ్య తన బృందంతో కలిసి, మంగళవారం సాయంత్రం అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా చేశామని ఆయన తెలిపారు. కోటగడ్డ గ్రామానికి చెందిన చేనుమల కుమారస్వామి ఈదురుగాలులకు రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసం అయినది.బుర్ర శ్రీనివాస్ అనే రైతు తనకున్న ఎకరం భూమిలో మామిడి సాగు చేసుకుంటున్నారు.వడగండ్ల బీభత్సానికి చెట్ల కాయలు రాలిపోవడంతో రైతు దిక్కు తోచని స్థితిలో కన్నీటి పర్యంతమయ్యారు. పక్వానికి వచ్చిన మామిడి తోటకి ఇప్పటికి మూడుసార్లు మందు పిచికారి చేసామని, 20 వేలకి పైగా పెట్టుబడి అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పసర రాంపూర్, మోపిదేవి మణికంఠ, చొప్పరి అంజయ్య,జిట్టబోయిన అయోధ్యనే రైతులు తనకున్న, మూడు ఎకరాల వరి సాగు చేశారు.ఇంకో ఐదు రోజులలో కోత సమయంలో అకాల వర్షం పడడంతో వరి పంట నేలపాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



### గాలివానకు తడిసి ముద్దయిన తాడ్వాయి...

అకాల వర్షం సృష్టించిన బీభత్సానికి తాడ్వాయి మండల అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకున్నారు.మండలంలోని వెంగళాపురం, నార్లాపురం మధ్యలో పెద్దచెట్లు విరిగిపడ్డాయి.జెసిబి యంత్రాలతో చెట్లు తొలగించి రవాణాకు ఆటంకం కలగకుండా తాడ్వాయిపోలీసుల చాకచక్యంగా వ్యవహరించి తొలగించారు.ప్రయణికులకు రవాణామార్గం పునరుద్ధరణ చేయించారు.అదేవిదంగా అంకంపల్లిలో చేతికొచ్చిన వరి నేలవాలింది. మొక్కజొన్న పంటంతా కిందపడి అతలాకుతలమై పనికిరాకుండా పోయిందని రైతులు లబో దిబో మన్నారు.కాటాపురం పరిది గ్రామాలలో మామిడి కాయలు రాలిపోయాయని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మామిడి కాయలు పచ్చళ్లకు విక్రయించి వచ్చినడబ్బులతో ఇండ్లలోనీ సమస్యలు పరిష్కారం అయేదని,గాలిదుమారం సృష్టించిన బీభత్సానికి నష్టపోయామని అంటున్నారు.బంధాల,నార్లాపురం పాఠశాల భవనాల పై రేకులు గాలికి ఎగిరిపోయాయని గ్రామస్తులు, పాఠశాల యజమాన్యం తెలిపారు. ఆరుభయట చెట్లకిందనె చదువులు సాగేవిదంగా ఉన్నాయన్నారు.దామెరవాయి,అంకంపెల్లి,బంధల షిగ్రిగేషన్ షెడ్లు గాలికి కొట్టుకుపోయాయి.

### పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్.జి తో కలిసి మంగళవారం పరిశీలించారు. కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన పంట వివరాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు.నర్సింహసాగర్, గాంధీనగర్ గ్రామాలలో వట్టెం సర్వేశ్వరరావు 10ఎకరాలు వరి సాగు,పంగా జ్ఞానేశ్వర్, కాడబోయిన నరేందర్ 5 ఎకరాలు,అన్నె బోయిన నాగబాబు 9ఎకరాలు ఆడ మగ వరి సాగు చేయగా 85 శాతం నష్టం వాటిల్లినట్లు తెలిసింది. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు.









## గులామ్ గిరికి రెడీ నా..

మొదటిపేజీ తరువాయి

పత్రికా విలువలకు తిలోద కా లు ఇస్తూ ఒక వ్యక్తి నిజాయితీని, ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కథనాలు ప్రచురించడం సరైంది కాదు అన్నారు. నిజా నిజాలు తెలుసుకోకుండా నాపై దుష్ప్రచారం చేయడం బాధాకరం అన్నారు. ఒక గుంట భూమి కబ్జాకు పాల్పడినట్లు నిరూపించిన నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా అన్నారు. వాళ్లలో తెలంగాణ పౌరుషం ఉంటే, వాళ్ళ ఒంట్లో చీము నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలి ఎలాంటి ఆధారాలు లేకుండా నాపై తప్పుడు ప్రచారాలు చెస్తున్న వారిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంట అన్నారు. ఫారెస్ట్ భూములను కాపాడుతా.... పట్టా భూములు కలిగిన రైతులకు న్యాయం చేస్తా దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తా అని అన్నారు మీలో నిజంగా తెలంగాణ పౌరుషం ఉంటే, మీ ఒంట్లో చీము, నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గార్లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మీడియా సమావేశం నిర్వహించారు. గత మూడు, నాలుగు రోజులుగా బిఆరఎస్ పార్టీ దిన పత్రికలో, టీవీ ఛానల్ లో వచ్చిన వార్త కథనాలు, సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారం, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేసిన అటవీ భూముల ఆక్రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ధర్మసాగర్ మండలం దేవునూర్, ముప్పారం, నారాయణగి గ్రామాలకు చెందిన రైతులు నన్ను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని కోరారు. పట్టా భూములను అటవీ శాఖ ఆక్రమణపై రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ గారిని కలిసి రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖలతో జాయింట్ సర్వే చేసి హద్దులు నిర్ధారించి రైతులకు న్యాయం చేయాలని కోరడం జరిగిందని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, ఫారెస్ట్ శాఖ వారు జాయింట్ సర్వే నిర్వహించారు. జాయింట్ సర్వే రిపోర్ట్ లో 23మంది రైతులకు సంబందించిన 43.38 ఎకరాల భూమి పట్టా భూమి ఉంది అని తేలింది. అటవీ శాఖ డ్రాఫ్ట్ లో లేని ఈ భూమి పట్టా భూమి అని నిర్ధారించారు. ఈ 23మంది రైతులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ బుక్ లు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి ద్వారా జారీ చేసిన పట్టా పాస్ బుక్ లు కూడా ఇచ్చారని, 2017 నుండి ఈ 23 మంది రైతులకు రైతు బంధు ద్వారా ఆర్థిక సహాయం కూడా అందుతున్నట్లు వెల్లడించారు. అటవీ శాఖ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రపోజల్ ప్రకారం 3 వేల 750 ఎకరాలు ఉండాల్సిన అటవీ భూమికి జాయింట్ సర్వే రిపోర్ట్ ప్రకారం 3 వేల 955 ఎకరాలు అటవీ శాఖ అధీనంలో ఉంది. దీనిని బట్టి రైతుల పట్టా భూములను కూడా అటవీ శాఖ తమ అధినంలో పెట్టుకొని ఇవి కూడా అటవీ భూములే అని బుకాయిస్తోంది. రైతులు వారి పట్టా భూములలో పంటలు వేసుకుంటే పంటలకు నష్టం కలిగించడమే కాకుండా హద్దులను చేరిపేస్తున్నారని, పట్టాదారులైన రైతుల పైన కేసులు పెడుతున్నట్లు తెలిపారు. న్యాయ పరంగా, చట్ట పరంగా హక్కులు కలిగిన రైతుల పక్షాన నేను మాట్లాడుతున్నాని వాళ్ళ ప్రతినిధిగా రైతులకు న్యాయం చేయాలన్నదే నా ప్రయత్నమని తెలిపారు. 30 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఒక గుంట భూమి కూడా కబ్జాకు పాల్పడలేదని ఈ రోజు వరకు కూడా ఒక ఆరోపణ లేదు, ఒక పోలిస్ కేసు లేదని స్పష్టం చేశారు. రాజకీయంగా నన్ను ఎదుర్కోలేని వారు నాపై చౌకబారు విమర్శలు చేస్తున్నారని సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, రాజయ్య గారు ఇద్దరు అక్కడికి వెళ్లి ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలతో కలిసి మీడియా ముందే వాస్తవాలను ప్రజలకు తెలియజేసిన నేను సహకరించడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జాకు పాల్పడిన నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్తానని స్పష్టం చేశారు. పట్టాదారులైన రైతులకు న్యాయం చేయడంతో పాటు అటవీ భూములను కాపాడాల్సిన బాధ్యత నాపై ఉందని అన్నారు. అటవీ భూములను పరిరక్షించడానికి దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే కూడా ఆధ్వర్యంలో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. పట్టా భూములు కలిగిన రైతులకు అన్యాయం జరగకుండా చూసుకోవడతో పాటు అటవీ భూమిని కాపాడుతనని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## భానుడి..భగభగ...

మొదటిపేజీ తరువాయి

మే నెలాఖరు నుంచి నెమ్మదించడం ప్రారంభమవుతుంది. అయితే ఏప్రిల్ రెండో వారంలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటిపోయే అవకాశముందని చెబుతున్నారు. దీంతో సాయంత్రం 7 గంటలైనా వేడిమి తగ్గడం లేదు. ఫ్యాను గాలీ వేడిగానే వీస్తోంది. ఉక్కబోతతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పగటిపూట వడగాడ్పులకు భయపడి జనం బయటకు రావడం లేదు. సాయంత్రం కాస్త సేదతీరుదామని ఇంటి నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదు. దుకాణాలు పగలు వెలవెలబోతున్నాయి. చాలా మంది ఏసీలు వేసుకుని ఇళ్లకే పరిమితమవుతున్నారు.

### ఏసీలు, కూలర్లకు పెరిగిన గిరాకీ...

ఏసీలు, కూలర్ల విక్రయాలు పెరుగుతున్నాయి. భూపాలపల్లి, కాటారంలో రోజుకు దాదాపు 200కి పైగా ఏసీలు, కూలర్లు అమ్ముడవుతున్నాయి. ఇదే అదనుగా ధరలు బాదేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. కూలర్ల విషయంలో నాణ్యతా ప్రమాణాలు వట్టిమాటగా కనిపిస్తోంది. స్థానికంగా తయారు చేస్తున్న వాటికీ పెద్ద కంపెనీల స్టిక్కర్లు అంటించి సొమ్ము చేసుకుంటున్నారు.

### -వేసవి ఉపశమనాలేవి...!?

ఎండ సెగ ఇంకా ప్రభుత్వ యంత్రాంగానికి తగిలినట్లు లేదు. వేసవి ఉపశమనానికి ఏర్పాట్లు ఎక్కడా కానరావడం లేదు. గతంలో ప్రతి ఏడాదీ ఏప్రిల్ మొదటి నుంచే చలివేంద్రాలు, చలువ పందిళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసేది. దానికి అనుగుణంగా స్థానిక సంస్థలు లేదా ప్రభుత్వ యంత్రాంగం చలివేంద్రాలు ఏర్పాటు చేసి చలువ పందిళ్లు వేసేవారు. ఇప్పుడు ఉన్నచెట్లు నరికేస్తున్నారు. ఇప్పటికే ఉదారులు కొందరు చలివేంద్రాలు, మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నా ప్రభుత్వ యంత్రాంగానికి మాత్రం ఎండవేడిమి సోకకపోవడం గమనార్హం. వాటి ప్రారంభానికి వెళుతున్న ప్రజాప్రతినిధులకు కూడా ఆలోచన తట్టకపోవడం శోచనీయం. వివిధ పనులపై బయటకు వస్తున్న ప్రజలు గుక్కెడు నీళ్ల కోసం నలుదిక్కులూ చూడాల్సి వస్తోంది. ఇక ఎండవేడిమి నుంచి ప్రయాణికులకు ఉపశమనానికి బస్సుల్లో ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసేది. ఇప్పుడు అధికారులు అవీ మరిచినట్టున్నారు. కనీసం ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా చల్లటి నీరు ఏర్పాటు చేయలేదంటే పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు.

### -వేసవి జాగ్రత్తలు తప్పనిసరి..

ఉష్ణోగ్రతలు పెరగడంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య ఎండలో తిరగకపోవడమే మంచిదంటున్నారు. బయటకు వెళ్లేవారు సబ్జాగింజల నీళ్లు, పల్చటి మజ్జిగ, బార్లీ వంటి ద్రవాలను తమ వెంట తీసుకెళ్లి దాహం వేయకపోయినా తాగుతుండాలి. దాంతో డయేరియా, డీహైడ్రేషన్, వడదెబ్బకు దూరంగా ఉండొచ్చు. తాగునీరు, ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. బిర్యానీలు, నాన్వెజ్, నూనె వస్తువులు, వేపుళ్లు, స్వీట్లు వంటి దాహం ఎక్కువయ్యే ఆహారం మితంగా తినడమే మంచిది. ఇంట్లో కూడా తేలిగ్గా జీర్ణమయ్యేవి తీసుకోవాలి. మంచినీరు ఆరారగా తాగుతుండాలి. మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్లడం మానుకోవాలి. తప్పనిసరై వెళితే ఎండకు రక్షణగా గొడుగు వేసుకోవాలి. టోపీ వంటివి ధరించాలి. నల్ల దుస్తులు ధరించకూడదని, తెలుపు లేదా లైట్ కలర్స్ వేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కూల్ డ్రింక్స్, కూల్ వాటర్ తాగడం మంచిది కాదు. పిల్లలు, వృద్ధులు ఉప్పు కలిపిన మజ్జిగ సేవించడం మంచిది. వెజిటబుల్ ఫుడ్ తీసుకోవాలి. నాన్ వెజిటేరియన్‌కు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.



## పూర్వ విద్యార్థుల సమావేశ పోస్టర్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**
యూనివర్సిటీ మహిళా కళాశాల, సుబేదారి, ఈనెల 17న పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించడానికి సిద్ధంగా ఉంది. ఈ సన్నాహాల్లో భాగంగా, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.



ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం మంగళవారం పూర్వ విద్యార్థుల పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల ను 2012–13 విద్య సంవత్సరంలో ప్రారంభించారు. ఇప్పటి వరకు 10సంవత్సరాల కాలంలో 3వేలమంది విద్యార్థినిలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకోవడం జరిగిందని, సుమారుగా 400 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. మధుశ్రీ, అధ్యాపకులు డాక్టర్ కె. భాగ్యలక్ష్మి, డా. కె. కవిత, డా. ఎ. రవీందర్, అన్నపూర్ణ విద్యార్థులు నస్రీన్ (పొలిటికల్ సైన్స్) సౌమిత (ఎంపిఏ) సాహితీ (ఎంపిఏ) పాల్గొన్నారు. రాబోయే సమావేశం పూర్వ విద్యార్థులను తిరిగి కలుసుకోవడం, వారి విజయాలను జరుపుకోవడం, బంధాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## ఒప్పంద అధ్యాపకులను అందర్నీ పర్మినెంట్ చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలోని 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1270మంది ఒప్పంద అధ్యాపకులను రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా పర్మినెంట్ చేయాలని, ఏప్రిల్ 4వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21వెంటనే రద్దుచేసి తమకు న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయ అధ్యాపకుల సంఘం పిలుపుమేరకు మంగళవారం అధ్యాపకులు తరగతులను బహిష్కరించి కాకతీయ విశ్వవిద్యాలయం ప్రధాన పరిపాలన భవనం ముందు ధర్నా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ కర్ణాకర్ రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్, డాక్టర్ కనకయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని గతంలో అనేక సార్లు గత ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వామని, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు అందరిని రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 4వ తేదీన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 21 ఒప్పంద అధ్యాపకులకు ఎలాంటి లాభం చేకూర్చే విధంగా లేదని వెంటనే జీవోను రద్దుచేసి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1270 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పనిచేస్తామన్నారు వీరందరికీ ఉద్యోగ భద్రతతో పాటు తక్షణమే ఉద్యోగ భద్రతతో పాటు యూజీసీ సెవెంత్ పే బేసిక్ ప్లస్ డి ఏ ప్లేస్ హెచ్ఆర్ఏ ప్లస్ 3 ఇంక్రిమెంట్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే దిశగా తగు చర్యలు చేపట్టాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. ఆందోళన కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ సాధు రాజేష్, డాక్టర్ సతీష్, డాక్టర్ వీణ, డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ అంజన్నరావు, డాక్టర్ గడ్డం కృష్ణ, ఆర్ డి ప్రసాద్, డాక్టర్ కే మధుకర్ రావు, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ సునీత, సుజాత, డాక్టర్ సంగీత్ కుమార్, డాక్టర్ బ్లెస్సి ప్రియాంక శ్రీలత సుచరిత పాల్, సత్యజాల, డాక్టర్ సదాశివ, డాక్టర్ నాగేశ్వరరావు, తూర్పాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## శ్రీజా జాదవ్ ను అభినందించిన కేయూ వీసీ

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**
కేయూ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ జిల్లాస్థాయి నేషనల్ యూత్ పార్లమెంట్‌లో బయోటెక్నాలజీ ఫైనల్ ఇయర్‌కు చెందిన శ్రీజా జాదవ్ ఎంపికై అనురాగ్ యూనివర్సిటీలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని నేషనల్‌కు ఎంపికయ్యారు. ఈసందర్భంగా శ్రీజ జాదవ్ గతనెల మార్చి 1నుంచి 3వ తేదీల్లో ఢిల్లీలోని పార్లమెంట్ వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే కార్యక్రమంలో ట్రాన్సిషనల్ మోడల్స్ ఇంప్లిమెంటేషన్ మార్గాలు అనే అంశంపై అనర్గళంగా ప్రసంగించి స్పీకర్‌తోపాటు సభనుద్దేశించి తన వాగ్ధాటితో జడ్జిలందరిని మెప్పించి ఘనవిజయం



సాధించి కాకతీయ యూనివర్సిటీకి అఖండమైన కీర్తి ప్రతిష్టలు తెచ్చిందని, ఈసందర్భంగా శ్రీజా జాదవ్‌ని మంగళవారం కేయూ వీసీ ప్రొ. కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.వి.రామచంద్రం, ప్రిన్సిపాల్ ప్రొ.టి.మనోహర్, వైస్‌ప్రిన్సిపాల్ డా.కె.మమత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొ.ఇ.నారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ డా.రాధిక, డా.టి.శాస్త్రీ, బీఓఎస్ పి.శ్రీనివాస్, డీఓ వాసుదేవరెడ్డి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి అభినందించారు. ఈసందర్భంగా శ్రీజా జాదవ్‌ను మొదటి గేట్ నుంచి డిపార్ట్‌మెంట్ వరకు ర్యాలీగా పుష్పగుచ్చాలు అందించి గజమాలలతో సత్కరించి ఆహ్వానించారు.

## ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ కార్మికులకు ప్రగతి చక్ర అవార్డులు

### వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను

**ఏప్రిల్ 8, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :**
వరంగల్ రీజియన్‌లో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ త్రైమాసికంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను గౌరవిస్తూ "ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవం" వరంగల్1 డిపోలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రత్యేక అతిథిగా హాజరై అవార్డులు అందజేసి, ఉద్యోగులను శాలువాలు కప్పి, ప్రశంసా పత్రాలు అందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రాఫిక్ రద్దీ పరిస్థితుల్లోనూ మన సిబ్బంది ఎంతో సమర్థవంతంగా పని చేస్తూ ప్రయాణికుల సురక్షి త రవాణా కోసం అంకితభావంతో కృషి చేస్తున్నారు. ఎటువంటి యాక్సిడెంట్లు లేకుండా ప్రయాణికులను



సురక్షి తంగా వారి గమ్యస్థానాల్లో చేరుస్తున్న డ్రైవర్ కండక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో ముందుకుసాగాలి" అని ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం (ఓ)కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ ఆర్ఎం (ఎం) పి. మహేష్, ఏవో రవీందర్, పిఓ డి. సైదులు మరియు 9 డిపోల డిపో మేనేజర్లు, 9 డిపోల సిఐ లు ఎం ఎఫ్ లు సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.


## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అప్పగింత

**మహదేవపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
మహదే వపూర్ మండల కేంద్రానికి చెందిన కందికొండ రాజ్ కుమార్ అను వ్యక్తి తనకు చెందిన వివో కంపెనీ వై 21ఏ మోడల్ మొబైల్ ఫోన్ ను మరియు ఎన్కపల్లి గ్రామానికి చెందిన జాగరి శివకుమార్ అనే వ్యక్తికి చెందిన రెడ్ మీ కంపెనీకి చెందిన మోడల్ 12 మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నారు. కాగా ఈ విషయమై మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆట్టి మొబైల్ ఫోన్ లను గుర్తించి సేకరించారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ఎస్సై కె. పవన్ కుమార్ బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా వారు ఎస్సై పవన్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## రెండు లక్షల మొక్కజొన్న అగ్నికి ఆహుతి కన్నీటిరోదనంలో రైతన్న

**కొత్తగూడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త**
మండలంలోని పెగడపల్లి గ్రామపంచాయతీలో బొల్లు రవి అనే రైతు



ఆరు కాలం కష్టపడి మొక్కజొన్న పండించాడు. రెండు రోజులు అయితే చేతికి వచ్చేది. ప్రమాదం శాత్తు నిప్పంటుకొని సుమారు రెండు ఎకరాలు పై చిలుకు కాలిపోవడంతో భార్య భర్తలు కాలిపోయిన మొక్కజొన్న చేను లో కూర్చొని కన్నీరు పెట్టారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఏకమై ఒక్కతాటిగా కాలుతున్న మొక్కజొన్న బకెట్లతో నీళ్లు తెచ్చి కాలుతున్న మొక్కజొన్నను ఆర్పేశారు. దాంతో ఊపిరి పీల్చుకున్న ట్రైముందని ఫైన్ తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఆదుకొని నష్ట పరిహారం చెల్లించాలని పలు సంఘాలు కోరారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి.

**చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**
వివాహం కావడంలేదని మానసిక వేదనకు గురై మండలంలోని వెంచరామి గ్రామానికి చెందిన తోట లక్ష్మణ్ ( 28) అనే యువకుడు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి వెంచరామి గ్రామానికి చెందిన తోట లక్ష్మణ్ అనే యువకుడు తల్లిదండ్రు లు మృతి చెందడంతో అదే గ్రామానికి చెందిన చిన్నమ్మ ఇంటి వద్ద ట్రాక్టర్ డ్రైవర్ గా చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో వివాహం కావడం లేదని మానసిక వేదనకు గురైన లక్ష్మణ్ ఈనెల 5న గుర్తుతెలియని పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. ఎంజీఎం లో చికిత్స పొందు తూ సోమవారం మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి చిన్నమ్మ కుమార్తె తోట లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

## కుటుంబ కలహాలతో మహిళా ఆత్మహత్య.

**చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**
కుటుంబ కలహాలతో మానసిక వేదనకు గురై మండలంలోని ఒంటిపుతండ గ్రామానికి చెందిన ఎండి రజియా (45) అనే మహిళ గుర్తుతెలియని క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఎండి రజియా తన అత్త జోరంబి అందురాలితో భోజనం విషయంలో గొడవ పడి క్షణికా వేశానికి లోనై ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. మృతురాలి కుమారుడు ఎండి మస్తాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

## భూతగాదాలతో వ్యక్తి ఆత్మహత్య

**కురవి,ఏప్రిల్8,ప్రభాతవార్త:**
భూతగాదాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కాకులబోడు తండాలో మంగళవారం చోటుచేసుకుంది. బాధితురాలు ఇచ్చిన పిర్యాదు ప్రకారం తన భర్త గుగులోతు కిషన్ తన అవసరాల నిమిత్తం అదే తండాకు చెందిన తన సొంత భావ హార్యకు నాలుగేళ్ల క్రితం తనకున్న ఆరు ఏకరాల్లో 30గుంటలు రూ.15లక్షలకు విక్రయించాడు. ఇప్పుడు తన రెండవ కుమార్తె పెళ్లికి డబ్బు అవసరం కాగా మూడెకరాల భూమిని విక్రయించాలని చూస్తుండగా తన బావ హర్య, అతని కొడుకు సుమన్‌లు నువ్వు మా 30గుంటల భూమి కూడా కలిపి అమ్మాలని అప్పట వరకు భూమి అమ్మనివ్వమని ఇబ్బందులకు గురిచేయడంతో ఈ నెల 6న తండా పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుతుండగా హరియా, హాచి, సుమన్‌లు గొడవపడి చెప్పులతో కొట్టగా అవమానం భరించలేక ఈ నెల 8న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని పెర్కొన్నారు. పోలీసులకు పిర్యాదు చేయగా ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాటారం వార్త

# అత్యధిక సంఖ్యలో పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

**-ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, డిఈఓ రాజేందర్**

కాటారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారి ముద్రమళ్ల రాజేందర్‌తో కలిసి మంగళవారం పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జయశంకర్ బడిబాట కార్యక్రమంలో తమ తమ గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలను ప్రభుత్వం పాఠశాలలో చేర్పించే లక్ష్య యంగా ఈసంవత్సరం అధిక సంఖ్యలో పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలనే ఉద్దేశంతో పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయ బృందం, జిల్లా ప్లానింగ్ అధికారి రాజగోపాల్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి లక్ష్మణ్, సిఎంఒ రమేష్ మండల విద్యాధికారిణి ఐ.శ్రీదేవి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎఐఐఎస్ కో-ఆర్డినేటర్ గద్దల సుదర్శన్ ఐఈఆర్‌పిఎస్ సతీష్, ఆర్పీలు రవిశంకర్, తిరుపతి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## 1000రోజుల ప్రాముఖ్యతపై అవగాహన

**-అంగన్‌వాడీల్లో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమాలు**

కాటారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం 1000రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగిందని అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ప్రతాపగిరి, నస్తూర్‌పల్లి, మేడిపల్లి, బయ్యారం-2, చిదినేపల్లి, గుమ్మళ్లపల్లి-1,2, పోతులవాయి, సుందరాజ్‌పేట-1 కేంద్రాలలో పోషణ పక్షంకార్యక్రమాలను ఘనంగా నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా గర్భవతుల యొక్క బరువులు, మొదటి 1000రోజుల ప్రాముఖ్యతను మరియు 2సంవత్సరాల కంటె తక్కువ వయస్సు ఉన్న పిల్లల పెరుగుదల పర్యవేక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీ తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్ల గురించి వారి కుటుంబ సభ్యులతో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ యొక్క భర్తలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పిల్లల పెరుగుదలకు సంబంధించిన మెదడు అభివృద్ధి 2సంవత్సరాలలోపు 80%జరుగుతుందని, ఆవయసులో వారికి ఏది నేర్పించిన త్వరగా వస్తుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమాలలో కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ప్రతాపగిరి, నస్తూర్‌పల్లి, మేడిపల్లి, బయ్యారం-2, చిదినేపల్లి, గుమ్మళ్లపల్లి-1,2, పోతులవాయి, సుందరాజ్‌పేట-1 కేంద్రాలకు సంబంధించిన టీచర్లు, హెల్పర్లు, సిబ్బంది, చిన్నారులు, తల్లిదండ్రులు, గర్భిణీలు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## గణపురం మోడల్ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం

గణపురం ఏప్రిల్ 8 ప్రభాత వార్త




మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో మంగళవారంఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం లో భాగంగా దేశభక్తి నీ పెంపొందించ దానికి విద్యార్థుల్లో ఐక్యత పెంచడానికి హర్యానా రాష్ట్ర వంటలు, సంస్కృతిక కార్యక్రమాలు, పోటీలను నిర్వహించారు. మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి టి జి ఎం ఎస్ ఎడ్లపల్లి ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అందుకు తండలో ఘనంగా శీత్లా భవాని వేడుకలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.**

చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :



మండలంలోని అందుకు తండ గ్రామంలో లంబాడా తెగ ప్రత్యేక ఆరాధ్య దైవమైన సీత్ లా భవాని వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. భవాని తల్లి ఏడు రూపాయలలో దర్శనమిస్తుందని, గ్రామం తల్లి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నా రు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**-అల్లీపూర్ అంగన్‌వాడీలో ఘనంగా పోషణ పక్వాడ**

కాటారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాటారం మండలం లోని ఒడిపిలవంచ గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లీపూర్ అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగిందని అంగన్‌వాడీ టీచర్ ఎం.శ్రీలత రెడ్డి తెలిపారు. గర్భిణీ బరువులు..గర్భిణీ ఇంటి కుటుంబ సభ్యులకు గర్భిణీపై తీసుకోవల్సిన సంరక్షణపై వారి భర్తలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. మొదటి 100రోజుల ప్రాముఖ్యతపై గర్భస్థ సమయంలో 270రోజులు, 0నుండి 6నెలల పిల్లలు 180రోజులు, 7నుండి 24 నెలల పిల్లలు 550రోజులు ఈయొక్క 1000రోజుల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ మెదడు అభివృద్ధిపై ఏవయసులో అభివృద్ధి చెందుతుందనే విషయంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా 2సంవత్సరాల కంటె తక్కువ వయస్సు ఉన్న పిల్లల పెరుగుదల పర్యవేక్షణ విషయంలో మెదడులో నాడీ వ్యవస్థ 2సంవత్సరాల లోపు అత్యధికంగా ఏర్పడుతుందన్నారు. 2సంవత్సరాల లోపు 80% మెదడు అభివృద్ధి చెందుతుందని, ప్రేమ అప్యాయలతో కూడిన పెంపకం బిడ్డ మెదడు అభివృద్ధిని ప్రేరేపిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ప్రజలు, చిన్నారులు, తదితరులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాలి వాన భీభత్సం

**-నేలకొరిగిన విద్యుత్ స్థంబాలు**

**-మరమ్మతులు చేపట్టాలని రైతుల వేడుకోలు**

మహాముత్తారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని మీనాజీపేట వ్యవసాయ పొలాల్లో గల విద్యుత్ స్థంబాలు సోమవారం సాయంత్రం వీచిన గాలి దుమారం భీభత్సానికి నేలకొరిగాయి. దీంతో రైతుల పొలాలకు సాగునీరందించేందుకు మోటార్లకు విద్యుత్ సరఫరాలో



అంతరాయం వాటిల్లింది. మంగళవారం రోజంతా విద్యుత్ సరఫరా లేకపోవడంతో తమ పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు, సిబ్బంది స్పందించి మరమ్మతులు చేపట్టి విద్యుత్ పునరుద్ధరణ చేయాలని కోరుతున్నారు. కాగా ఈవిషయమై 'ప్రభాతవార్త' విద్యుత్ సిబ్బందిని వివరణ కోరగా నేడు బుధవారం మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరా యధావిధిగా సరఫరా జరిగేలా చర్యలు చేపడుతామని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్మెంట్ శాతాన్ని పెంచాలి

**-మండల విద్యాధికారి ప్రకాష్ బాబు**

**-మహాదేవపూర్‌లో ప్రారంభమైన జయశంకర్ బడిబాట..**

మహాదేవపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం (ఈఆర్‌సి)లో మంగళవారం ట్రైనింగ్స్ ఆఫ్ స్కూల్స్(బడిబాట) కార్యక్రమం మండల విద్యాధికారి బి. ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ..రాబోయే విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల యొక్క సంఖ్యను పెంచాలని, విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, మహాదేవపూర్ మండలములోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కోరారు. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారి సూచనల మేరకు ఈ విద్యా సంవత్సరంలోనే ముందస్తుగా బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. హైస్కూల్ స్థాయిలో అయితే ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులను తప్పకుండా ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు కలిసి మాట్లాడాలని మరియు ప్రాథమిక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి బడిలో చేర్పుకోవాల్సిన బడిఈడు పిల్లలందరి వివరాలను సేకరించాలని కోరారు.కాబట్టి ఈ కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు పాల్గొని పాఠశాలలో ఎన్‌రోల్మెంట్ శాతాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిఆర్‌టియు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడు జూన్‌లో బడిబాట కార్యక్రమం నిర్వహించేది, కానీ ఇప్పుడున్న ప్రభుత్వం విద్యాశాఖ మీదున్న ప్రత్యేక శ్రద్ధతో ఈ విద్యా సంవత్సరమే అనగా ఏప్రిల్‌లో ప్రారంభించడం శుభసూచకం అని, కార్యక్రమాన్ని జిల్లాలో ముందస్తుగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషదాయకమని, పాఠశాలలు తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ చక్కటి అవకాశాన్ని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పై అధికారుల సూచన మేరకు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం పాఠశాలల సముదాయపు ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, మహాదేవపూర్ పాఠశాలల సముదాయపు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, మహాదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సరావత్ సుల్తానా, తిరుపతి రెడ్డి, మనోజ్ కుమార్, కోటేశ్వర్, నరేష్, శ్యామ్, సిబ్బంది మహేష్, బానయ్య, నరేష్, శ్రీనివాస్, రాజయ్య వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆన్ ద జాబ్ ట్రైనింగ్

### ( ఓ జె టి ) ఓరియంటేషన్ కార్యక్రమం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని

ప్రభాతవార్త హన్మకొండ ( విద్యా విభాగం) ఏప్రిల్ 8:

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)హనుమకొండలో కామర్స్ అండ్ వ్యాపార నిర్వహణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఆన్ ద జాబ్ ట్రైనింగ్ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి సుహాసిని అధ్యక్షత వహించి మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య రంగాలలో ప్రపంచానికే తలమానికంగా ఉన్న రిలయన్స్ సంస్థ ద్వారా విద్యార్థినిలు ఆధునిక సమాజానికి కావలసిన భాషా నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు మార్కెటింగ్ నైపుణ్యాలు సాధించి ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డా. సారంగపాణి మాట్లాడుతూ బీబీఏ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినిలు సహజ సిద్ధంగానే కౌశలాల ప్రదర్శనలలో ముందుంటారని దీనికి తోడుగా స్వీయ క్రమశిక్షణతో కూడిన సమయపాలన పాటించి ఓజేటీకి సంబంధించిన నైపుణ్యాలను వృద్ధి చేసుకొని లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన రిలయన్స్ హెచ్ఆర్ మేనేజర్ చల్లారావు మాట్లాడుతూ నైపుణ్యత గల విద్యార్థినిలకు రిలయన్స్ సంస్థ స్వాగతం పలుకుతుందని తెలిపారు అదేవిధంగా విద్యార్థినిలకు ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ తెలంగాణ క్లస్టర్ మేనేజర్ వడ్డే సురేందర్ , స్టోర్ మేనేజర్ ప్రశాంత్ , మరొక స్టోర్ మేనేజర్ నిరాజ్ అహ్మద్ , కళాశాల బీబీఏ కోఆర్డినేటర్ డాక్టర్ వి సుమలత , డాక్టర్ రాజు , డాక్టర్ రాజి రెడ్డి, శ్రీమతి సమత ,డాక్టర్ పి సురేష్ ,డాక్టర్ బి హేమలత, అకడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం.అరుణ, డాక్టర్ పి.రాజిరెడ్డి, డాక్టర్ వి సుమలత, శ్రీమతి సమత డాక్టర్ పి సురేష్,శ్రీమతి హేమలత, లైబ్రేరియన్ డాక్టర్ బి యుగేందర్, ఇంగ్లీషు ఉపన్యాసకులు రాంరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు,భోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని ప్రతిజ్ఞ.

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 8

ఏఐసీసీ మరియు టీపీసీసీ, స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశ్విని ఝాన్సీ రేడ్డి ఆదేశాల మేరకుభారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత.గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేపించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి. ఈ రోజు దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యం అవ్వాలి అనే ఉద్దేశ్యతో, రాయపర్తి మండలం బురహాన్ పల్లి గ్రామ నుండి కొండూర్ మీదగా "జై బాపు,జై భీమ్,జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం మరియు పాదయాత్ర కార్యక్రమం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది, ముఖ్య అతిథులుగా పాదయాత్ర రాయపర్తి మండల ఇంచార్జ్ అస్రఫ్ పాల్గొన్నారు. పాదయాత్ర భూరాహన్ పల్లి గ్రామం నుండి కొండూర్ మీదుగా కొనసాగగా, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర "భారత రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకుందాం, దేశాన్ని పరిరక్షి ంచుకుందాం" అనే నినాదాలతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రేడ్డి మాట్లాడుతూ,భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షి గా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షి ంచాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపనిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,భూరహాన్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంతలా వీరారెడ్డి, కొండూరు గ్రామపార్టీ అధ్యక్షుడు గిరగాని రాజు,మండల నాయకులు,స్థానిక ప్రజలు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,యువజన నాయకులు పాల్గొన్నారు.





## స్తంభించిన స్థానికం... ఎన్నికలకు గ్రహణం పల్లెలు సమస్యలతో పరేషాన్!

(పరకాల ప్రభాతవార్త)

సుమారు ఏడాదిన్నర కాలంగా స్థానిక సంస్థల పరిపాలన స్తంభించింది. గత ఏడాది జనవరి 23న సర్పంచ్ గిరికి కాలపరిమితి గిరి గీయడంతో వారు పదవిని వీడారు. అప్పటి నుంచి గ్రామ మంచి చెడులు చూసుకోవడానికి ప్రత్యేక అధికారులను నియమించారు. వారెప్పుడో చుట్టపుచూపుగా వచ్చి వెళ్లడం తప్ప సమస్యలు తెలుసుకున్నది లేదు పరిష్కరించింది లేదని పల్లె ప్రజలు వాపోతున్నారు. దాంతో గ్రామ పంచాయతీల నిర్వాహణ బాధ్యత కార్యదర్శులపైన పడింది. గ్రామంలో కనీస అవసరాలు సమకూర్చడానికి నిధులు లేవు. విధులు మాత్రం తప్పక నిర్వహించాలని ఆదేశాలు. లేక లేక వచ్చిన ఉద్యోగాన్ని వదులుకోలేని వారు సతమతమవుతూ అప్పులు చేసి మరీ సదుపాయాలు సమకూర్చుతున్నారు. వారికి కూడా సక్రమంగా వేతనాలు అందక అవస్థలను ఎదుర్కొంటున్నారు. కేసీఆర్ హయాంలో కార్యదర్శులుగా నియమితులైన వారు మధ్యంతరంగానే విధులు నుంచి తొలిగిపోయారు. అలాగే గ్రామంలో స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం లాంటివి, డంపింగ్ యార్డులను ఏర్పాటు చేయాలని బాధ్యతలు పూర్తిగా సర్పంచ్, కార్యదర్శులదేనని హెచ్చరించడంతో సర్పంచ్, కార్యదర్శిలు అప్పులు చేసి నిర్మాణాలు చేశారు. ఇప్పటికి చాలామంది సర్పంచులకు నిధులు రాలేదని వాపోతున్నారు. పరకాల ప్రాంత పల్లెల్లో పాలకులు లేకపోవడంతో సమస్యలు తిష్టవేసి కూర్చున్నాయి. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఆ నెల ఈ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామంటూ వాయిదాల పద్దతిలో దాటవేస్తుండడం అనేక సందేహాలను కలిగిస్తున్నది. ఇటువైపు గ్రామ పంచాయతీ ఎన్నికలు వాయిదా పడడం, మరోవైపు మండల పరిషత్ పదవుల కాలపరిమితి అయిపోవడం దాంతో పాటు పరకాల పురపాలక సంఘం కౌన్సిలర్ ల పదవి కాలం జనవరి 26తో ముగిసి పోవడం గమనార్హం. ఆ పదవుల కుర్చీలు ఖాళీ కావడంతో అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడిందని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధ్య అసాధ్యాలను పక్కన పెట్టి సాధ్యమైనంత త్వరగా స్థానిక ఎన్నికలను నిర్వహించి జనాలకు సేవలందించడం శ్రేయస్కరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## .టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి.డి. వాసంతి

ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) ఏప్రిల్ 8 :

రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే టెక్నికల్ టీచర్ సర్టిఫికేట్ ( టి టి సి ) వేసవి శిక్షణ కోర్సులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తేది: 17042025 నుండి 29042025వరకు స్వీకరించబడును. దరఖాస్తు చేయువారు 17042025నాటికి 18 సం నిండి 45 ఏళ్ల లోపు ఉండవలెను మరియు టెన్త్ పరీక్ష మరియు సంబందిత టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సులో లోయర్ గ్రేడ్ ఉత్తీర్ణత సాధించి ఉండవలెను. ఇట్టి దరఖాస్తులను జిల్లా విద్యాశాఖాధికారి, హన్మకొండగారి కార్యాలయంలోసమర్పించవలెను. మిగిలినవివరాలకు సంబందిత www.bse. telangana.gov.in వెబ్ సైట్ నందు చూడగలరని మరియు తేది: 01052025 నుండి 11062025వరకు (42 రోజులు) శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి.డి. వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు.




## సమ్మర్ క్యాంపులను విజయవంతం చేయాలి..

కలెక్టర్ ప్రావీణ్య..ప్రభాతవార్త సుబేదారి :

మే మాసంలో జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 1 నుండి 31వ తేదీ వరకు పలు క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9 నుండి 25 వరకు నగరంలోని ఔత్సాహిక క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొనే క్రీడాకారుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతుందని, అందుకు తగిన విధంగా అన్ని విభాగాలకు చెందిన జిల్లా అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకించి విద్యాశాఖ, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా క్రీడా శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ క్యాంపులో పాల్గొనే క్రీడాకారులకు దాతల సహకారంతో పాలు, గుడ్లులాంటి అల్పాహారం అందించాలని సూచించారు. క్రీడాకారుల స్పందనకు అనుగుణంగా నగరంలోనే వివిధ ప్రాంతాల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు చెప్పారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో ప్రతిభకు మెరుగులు దిద్దుకుని రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. 22 క్రీడాంశాలలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలపారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో ఎక్కువ మంది విద్యార్థులు, యువత పాల్గొనేలా కృషి చేయాలని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు క్రీడా సంఘాల బాధ్యులను కోరారు. హనుమకొండ జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు ఏర్పాటు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి అజీజ్ ఖాన్ కోరారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో క్రీడాకారులను పాల్గొనేలా చేయడంలో వ్యాయామ శిక్షకుల పాత్ర కీలకమన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొన్న అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర , జాతీయస్థాయి పోటీలలో బంగారు, తదితర పతకాలను సాధించారని పేర్కొన్నారు. జెఎన్ఎస్ అభివృద్ధికి కలెక్టర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహిస్తుందని, స్వయంగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. క్రీడాకారుల్లో దాగిన ప్రతిభను వెలికి తీసేందుకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు దోహదపడతాయని అన్నారు. జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహించేలా ప్రణాళిక చేసినందుకు జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలియజేశారు. జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ30 రోజులపాటు నిర్వహించే ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, రెజ్లింగ్, కబడ్డీ, క్రికెట్, లాన్ టెన్నీస్, సాఫ్ట్ బాల్, హాకీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, తదితర క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీలోగా హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలోని కార్యాలయంలో క్రీడాంశాలలో పాల్గొనదలచిన క్రీడాకారులు, విద్యార్థులు తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డీఈఓ వాసంతి, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం , వివిధ క్రీడా సంఘాల బాధ్యులు పింగిలి రమేష్ రెడ్డి, తోట శ్యాం ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి సహా వివిధ క్రీడా సంఘాల బాధ్యులు , ఎస్జీఎఫ్ సెక్రటరీ దస్రు నాయక్ , పిఈటి అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కర్రెగుట్ట భద్రత పై పటిష్టమైన చర్యలు

ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్.

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణలోని దాని ప్రాబల్యం పూర్తిగా తుడిచి పెట్టుకొని పోయిందనీ,మావోయిస్టు పార్టీకి ప్రజలలో ఎటువంటి ఆదరణ లేదనీ,ఆ పార్టీ సిద్ధాంతాలను ప్రజలు ఎవరు నమ్మడం లేదనీ, మావోయిస్టు పార్టీ కేవలం తన ఉనికిని చాటుకోవడానికి, ఆ పార్టీ నాయకుల స్వప్రయోజనాల కోసం ములుగు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు మండలాల్లోని సరిహద్దు కర్రేగుట్ట ఆటవి ప్రాంతంలో మావోయిస్టుల మతిభ్రమించి రక్షణ పేరుతో ప్రజలు నిత్యం తిరిగే ప్రదేశాలలో ప్రెషర్ మైన్స్ పెట్టి వారి ప్రాణాలు బలిగొంటున్నారనీ జిల్లా ఎస్పీ అన్నారు. ఈ విధంగా సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి వారు పెట్టిన ప్రేషర్ మైన్స్ వల్ల బలి అవుతున్న అమాయక గిరిజన, గిరిజనేతర ప్రజలపై పోలీస్ ఇన్ఫార్మర్ అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు సిపిఐ మావోయిస్టు పార్టీ అమర్చిన ప్రేషర్ మైన్స్ వలన కర్రేగుట్ట పైకి పశువులను మెపటం కోసం వెల్లిన ముకునూర్



పాలెం గ్రామానికి చెందిన మూగ, చెవిటి వ్యక్తి అయినా సోయం పెంటయ్య, వేదురు బొంగుల కోసం వెళ్లిన కొంగల గ్రామానికి ఇల్లందుల ఏసు ఈ ఇద్దరు చనిపోగా, దైవ దర్శనం కోసం వెళ్లిన చొక్కాల గ్రామానికి చెందిన డర్రా సునీత, చేపల వేటకు వెళ్లిన అంకన్న గూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్,వంట చెరుకు కోసం వెళ్లిన ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణమూర్తి తీవ్రగాయాల పాలైనా రన్నారు. పౌర హక్కుల సంఘాలు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మావోయిస్టుల చర్యలను ఖండిచాలని వారిని కోరడం జరిగిందన్నారు. ములుగు జిల్లా మరియు బీజాపూర్ జిల్లా సరిహద్దు లలోని వివిధ గ్రామాల గిరిజన, గిరిజనేతర ప్రజలు పూర్తిగా అటవీ ఉత్పత్తులపై, పశువుల పెంపకం పై ఆధారపడి వారి జీవనం కొనసాగిస్తూ ఉంటారన్నారు.వారు నిత్యం తిరిగే ప్రదేశాలలో మావోయిస్టులు ప్రెషర్ మైన్స్ ఆమర్చి వారి జీవించేహక్కును కాలరాస్తున్నారు, సిపిఐ మావోయిస్టులు అమర్చినటువంటి ప్రెషర్ మైన్స్ ను వెంటనే వారు వాటిని తొలగించాలినీ అన్నారు.సరిహద్దు గ్రామాలలోని ప్రజలు ఎవరు భయపడకూడదని ప్రజల భద్రతపై ములుగు పోలీస్ పటిష్టమైన భద్రతపరమైన చర్యలు తీసుకుంటుందని, నిత్యం బాంబు నిర్వీర్యం చేసే బృందాలతో కర్రేగుట్ట పై తనిఖీలు చేస్తూ మావోయిస్టులు అమర్చినట్టువంటి ప్రేషర్ మైన్స్ ఎప్పటి కప్పుడు తొలగిస్తుందని, ఎవరికైనా అను మానాస్పదంగా ఆటవి ప్రాంతంలో మైన్స్ కనిపించి నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ తెలియజేసినారు.

# వేట పేరుతో కర్రెగట్టపైకి రావద్దని మావోయిస్టుల లేఖ

..భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వెంకటాపురం వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంతి పేరిట విడుదల...

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)వెంకటాపురం వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంతి పేరిట విడుదలైనా ఈలేఖ సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతోంది.. ఆ లేఖలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం అయింది. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తానే ఏడవ గ్యారంటి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని మాట్లాడినారు. ప్రజా పాలన అని చెప్పి ప్రజలు సమస్యలపై అనేక దరఖాస్తులు తీసుకుని, ఒక్కటి కూడా పరిష్కార. చేయలేదు. ప్రత్యక తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాడి ప్రాణత్యాగం చేసి సాధించుకున్నారు. సామ్రాజ్య వాదుల దళారి నిరంకుశ పెట్టుబడి దారుల, భూస్వాముల ప్రయోజనాలను నెర వెర్పడానికి రైతుల భూములను, ప్రజల భూములను, ఫారెస్ట్ భూములను ఆక్రమించి అప్పజెప్పుతున్నాడు. ఆ భూముల కోసం ప్రజలు, ప్రజా సంఘాలు పోరాడుతుంటే వారిపై పోలీస్సులు లాటి చార్జీలు చేసి, ఆంస్టులు చేస్తు జైల్లో వేస్తున్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ



లేకుండా పోయిందని, ప్రజల సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరించలేదని ఒక సంవత్సరం లోపలనే తెలిపోయింది.బహుళజాతి కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయడానికి బ్రాహ్మణీయ హిందూ పాసిస్టు బి జె పి కగార్ పెరుతో ప్రజలపై, ప్రజా సంఘాలపై, మావోయిస్టు పార్టీపై దాడులు కొనసాగు తున్నాయి. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ కూడా మా పార్టీపై దాడులు కొనసాగిస్తున్నారు.కగార్ ఆపరేషన్ పేరుతో చేస్తున్న దాడులలో అనేక మంది పార్టీ నాయకత్వం, పి ఎల్ ఐ ఎ. తో పాటు, సాధారణ ప్రజల వరకు బూటకపు ఎన్కౌంటర్ లో అమరులు అవుతున్నార ఇందులో అదివాస్ ప్రజలే చాలా మంది ఉన్నారు.ఈ కగార్ బారి నుండి రక్షణ పొందడానికి మేము కర్రిగట్టపై బాంబులు అమర్చినాము.ఈ విషయం ప్రజలకు వివిధ రూపాల్లో ఆలియజేశాము.అయినప్పటికి కొద్దిమంది ఆదివాసి, ఆదివాసియేతర ప్రజలను పోలీసులు మాయమాటలు చెప్పి నమ్మిస్తూ డబ్బులు ఇస్తూ ఆశలు కల్పిస్తూ ఇన్ పార్మర్ గా మార్చుకొని షికారు పేరులో కర్రెగుట్టపైకి పంపిస్తున్నారు మా రక్షణ కోసం అమర్చిన బాంబులో పడి చనిపోతున్నారు, కొంతమంది గాయపడుతున్నారు.ప్రజలారా పోలీసులు డబ్బులు ఇస్తూ, మాయమాటలు చెప్పి నమ్మిస్తూ ఇన్ పార్మర్ గా మార్చుకుంటారు. పోలిసుల మాయమాటలు నమ్మి ఎవరు ఇస్ పార్మర్ గా మారవద్దు. మన కుటుంబాలను కష్టాలపాలు చేయకండి.పోలీసులు మాయమాటలు చెప్పి నమ్మిస్తారు. వారి వలలో పడి కర్రెగుట్టపైకి రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామనీ విప్లవాభివందనాలతో కార్యదర్శి శాంత పేరుతో విడుదల చేసిన లేఖలో పైన పేర్కొన్న విధంగా ఉంది.

## లాస్య అశ్రితలను ఆశీర్వదించిన పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

**ములుగు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని జీవంతరావు పల్లె గ్రామంలో మంగళవారం జరిగిన కర్ణ వేదన కార్యక్రమానికి పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నిప్పాని హైమవతి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆక్షి ంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో కొండవేని ప్రదీప్, రజిత, పరకాల ప్రముఖ ఆడిటర్ నిప్పాని సత్యనారాయణ, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ ఉపాధ్యక్షులు పెండ్యాల సలేంద్రం, టి యు డబ్ల్యూ జే ములుగు జిల్లా సభ్యురాలు, సీనియర్ రిపోర్టర్ పెండ్యాల ఇందిరాదేవి, ప్రముఖ సాఫ్టేర్ నిప్పాని శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడొద్దు,,ఆదుకుంటాం

**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 08)** అధైర్యపడొద్దని,,,ఆదుకుంటామని మంత్రిసీతక్క, కలెక్టర్ ఆదేశించారు. మండలంలో సోమవారం రాత్రి గాలిదుమారం వడగండ్లవర్షం కుర్సింది, మండల వ్యాప్తంగా ఇండ్లుకూలాయి. ఎంపిడిఓ ఓ తహశీల్దార్, ఎంపీ ఓ ఓకటీమ్ గా తాడ్వాయి, ఇందిరానగర్, కాటాపురం, మేడారం, నార్లాపురం, అంకంపెల్లి, గ్రామాలలో పర్యటించారు. ఇదిలా ఉండగా సీతక్క ఆదేశాల మేరకు మండల కాంగ్రెసు పార్టి అధ్యక్షులు బొల్లుదేవేందర్ ఆధ్వర్యంలో టీమ్ సబ్యులు మండల కేంద్రంలో పర్యటించారు. తాడ్వాయి, ఇందిరానగర్, పై తాడ్వాయి, ఎస్సీకాలనీ, నర్సింగాపురం గ్రామాలలో బాదిలను పరమార్సించి కూలిన ఇండ్లను పరశీలంచి కలెక్టర్ దృష్టికి తీసుకెల్తామని తెలిపారు. మంత్రిసీతక్క దృష్టికి తీసుకెల్లి పరిహారం వచ్చేవిదంగా చూస్తామని హామి ఇచ్చారు.అకాలవర్షం, గాలిదుమారం బీవత్సవం ఎంతొనష్టం చేసిందన్నారు ఇండ్ల పైకప్పులు కొట్టుకు పొయి నీడలేకుండా పోయాయి. పైనతెలిపిన గ్రామాలలో భాదితులకు మనోధైర్యం ఇచ్చారు. మండల కమిటిలో నాయకులు పాకసాంబయ్య, యానాల సిద్దిరెడ్డి, రాజిరెడ్డి, ఇర్పసునీల్, సీనీయర్ నాయకులు లచ్చుపటేల్ పంచాయతీ కార్యదర్సి, డిపీ ఓ దేవరాజ్ తదిరులు ఉన్నారు. సర్వేచేసిన నివేదికను కలెక్టర్ కు పంపిస్తామన్నారు.

# ములుగు వార్త



## రామచంద్రపూర్ లో ఘనంగా సర్వర్ వర్ధంతి

సర్వర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం

ఎంసీపీఐ(యూ) పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుమారస్వామి

జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య




**ములుగు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** పేదరిక నిర్మూలన, సమానత్వం కోసం ఉద్యమించి ప్రాణ త్యాగం చేసిన ఎంసీపీఐ(యూ) నేత కామ్రేడ్ ఎండి. సర్వర్ ఆశయాలతో పాటు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దామని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య అన్నారు,పీడిత ప్రజల అభ్యున్నతికై పోరాడిన ఉద్యమనేత కామ్రేడ్ ఎండి సర్వర్ 38వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రామచంద్రపురం గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద ఎంసీపీఐ(యూ) పార్టీ నేతలు,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి, జెండా ఎగరవేసి, పూలమాలలతో ఘన నివాళులర్పించారు,అనంతరం కుమార స్వామి, చంద్రయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల, సాయుధ రైతాంగ ప్రజల కోసం త్యాగధనుడు యం.డి. సర్వర్ చేసిన సేవలు మరువలేని వని, పేదరిక నిర్మూలనకు కోసం నిరంతరం ఉద్యమించిన సర్వర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చిరస్మరీనీయులుగా నిలిచారని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు దొంతి రాంరెడ్డి, దొంతి ప్రతాప్ రెడ్డి, బేతి రాజిరెడ్డి,సాయిరెడ్డి,రాస రాజన్న, మామిడిశెట్టి చిన్న మల్లయ్య, వడ్లూరి వెంకన్న, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమారానికి నేలకొరిగిన కరెంటు స్తంభాలు...

వెంకటాపురం, ప్రభాత వార్త





మంగళవారం సాయంత్రం అకస్మాత్తుగా గాలివాన, పిడుగులతో కూడిన వర్షం కురిసింది. అత్యధికంగా ఈ వర్షానికి పంటలకు, సాధారణ గృహాలకు కొంత నష్టం జరిగింది.అకస్మాత్తుగా వచ్చిన గాలి దుమారం వల్ల వరి,మామిడి వంటి పంటలకి నష్టం వాటిల్లింది.పూరి గుడిసెలు, రేకులతో కూడిన ఇండ్లకు నష్టం వాటిల్లింది.రేకులు ఇళ్లపై నుండి గాలికి లేచి దూరంగా పడిపోయి పగిలిపోయాయి.అనేక చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోయి కొన్ని గ్రామాలు అంధకారంలో కొటుమిట్టాడాయి. ఈదురు గాలుల బీభత్సంతో ఆలుబాక, వెంకటాపురం ప్రాంతా లలో కరెంటు స్తంభాలతో పాటు, భారీ వృక్షాలు కూడానేలకొరిగినాయి.

# అకాల వర్షంతో రైతు కంట కన్నీరు

.. .. వేసిన పంట నేలరాలింది....
దుఃఖంతో బిక్క ముఖం వేసిన రైతు...
అధికారుల సర్వేపై నమ్మకం లేదు..
సర్వేలన్నీ కంట తుడుపు చర్యలే..
రైతుల పట్ల ప్రేమ ఉంటే ఎకరాకు 50 వేల
రూపాయల నష్టపరిహారం చెల్లించాలి..
పాలకులు రైతుల పట్ల ముసలి కన్నీరు
కార్చడం ఆపాలి...
సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ
మల్లారెడ్డి...



**గోవిందరావుపేట ప్రభాత వార్త** నిన్న కురిసిన వడగండ్ల వానకి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేసిన వరి చేన్లు నేలకొరిగాయి.చేతికొచ్చిన ఒరి గింజలు నేలరాలాయి.90 శాతం మేర రైతులకు నష్టం వాటిల్లింది.రైతులు తమ పంట పొలాల వద్ద కన్నీరు మున్నీరవుతున్నారు..చేతికొచ్చిన వరి చేను అకాల వర్షం రాళ్ల వానతో పూర్తిగా దెబ్బతినడంతో రైతు కంట కన్నీరు కారుస్తూ నోటి నుండి మాట రాని పరిస్థితి ఏర్పడింది. కుటుంబ మంతా రోదనలో మునిగిపోయింది. రైతన్న నోరు మూగబోయింది. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. పొలం వద్ద రైతు నేలరాలిన తన పంట చేను చూసి లబోదిబో మంటు నెత్తి నోరు బాదుకుంటూ చేతికొచ్చిన పంట కళ్ళముందే నేలపాలు అయిందని అంతులేని దుఃఖంతో బిక్క ముఖం వేసుకొని దిక్కులేని పరిస్థితుల్లోకి నెట్టి వేయబడ్డాడు. ఆదుకోమని ప్రభుత్వాలను ప్రార్థించాల్సిన దినస్థితికి వెళ్లామని రైతు మనోవేదన చెందుతున్నాడు. ఇప్పటికే ఒక్కొక్క ఎకరానికి 30 నుంచి 35 వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఐదు నుంచి పది ఎకరాల వరకు సాగు చేస్తున్నారు. ఒక్కొక్క రైతు ఈ అకాల వర్షంతో లక్ష 50 వేల నుండి 5 లక్షల వరకు నష్టపోవడం జరిగింది. చిన్న చిన్న కారు రైతులు మధ్య తరగతి రైతులు దిక్కుతోచని స్థితిలోకి నెట్టి వేయబడ్డారు. ప్రకృతి వైపరీత్యాలు ద్వారా జరిగిన నష్టానికి ప్రభుత్వాలు బాధ్యత లేదా రైతుకు అండగా నిలబడపవలసిన అవసరం లేదా అని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ప్రభుత్వం కొన్ని జిమ్మిక్కులు అమలు చేస్తూ రైతులను దగా చేస్తుందని రైతులు మండిపడుతున్నారు. కొంత మంది అధికార ప్రజాప్రతినిధులు రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తూ ఆదుకున్నట్టు నటిస్తూ సర్వేల పేరుతో అధికారులను పంపి రెండు మూడు రోజులు గ్రామాల్లో తిప్పి సర్వే చేశాం ప్రభుత్వం మీకు సహాయం చేస్తుంది అని రైతులను తప్పు దోవ పట్టిస్తూ రైతులకి పంగనామం పెడుతున్నారు. ప్రతి సంవత్సరం అధికారులు వచ్చి పంట సర్వే సేస్తుంటారు. ప్రభుత్వం డబ్బులు ఇస్తుంది మీకు అని చెప్తారు .కానీ ఏ ఒక్క రైతుకు నేటి వరకు ఒక్క రూపాయి కూడా రాని పరిస్థితి. ప్రభుత్వం చేపట్టే సర్వేలపై రైతులకు నమ్మకం లేదు.ఇది తూ తూ మాత్రం సర్వేలని రైతుల పట్ల ముసలి కన్నీరు కార్చడం కోసం సర్వే అధికారులను పంపుతున్నారని రైతులు తెలుపుతున్నారు .రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.. సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి. . ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల పంట పొలాలను సిపిఎం పార్టీ నాయకత్వం పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. 90 శాతం మేర రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతులకు జరిగిన నష్టపరిహారాన్ని సరియైన అంచనా వేసి ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సర్వేల పేరుతో రైతులపై కపట ప్రేమ తగదని ఆయన అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల రైతాంగం అగ్రహాన్ని ఈ ప్రభుత్వాలు పాలకులు చవిచూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు

# గాలిదుమారం,,గోర బీభత్సం

నార్లాపురం ఏరియలో రోడ్డుపై చెట్లు పడెను
అంకంపెల్లిలో ఇండ్లకూలె,
వరి మొక్కజొన్న పంట నష్టపోయె,
మామిడికాయ నేలరాలె
ఏజెన్సీలో చెట్టుపడి స్తంబం విరిగెను.
జెసిబి సాయంతో రాత్రి పోలీసులు చెట్లను తొలగింపు

తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 08) గాలి దుమారం సుష్టించిన బీవత్సవం తొ తాడ్వాయి మండల ప్స జలు అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకున్నారు. హోమవారం సాయంత్రం ప్రారంభం అయిన గాలిదుమారం రాళ్లవర్షం కురిసింది. మండలంలోని వెంగళాపురం, నార్లాపురం మధ్యలో పెద్దచెట్లు విరిగిపడ్డాయి. వర్షం కురుస్తుండట మూలంగా తొలగించడం కష్టంగా మారింది. జె సి బి మిషన్లు పెట్టినప్పటికి తొలగించె వాల్లకు రాత్రి కావడంతొ ఇబ్బందికరంగా మారింది. అయినప్పటికి ఓపి క గా రోడ్డుపై చెట్లుపడి రవాణాకు అటంకంగా ఏర్పడింది. ఆ చేట్లను గ్రామస్తుల సాయంతొ తొంగించారు. తాడ్వాయి పోలీసుల చాకచక్యంగా వ్యవ హరించి తొలగించారు. ప్రయణికులకు రవాణా మార్గం పునరుద్దరణ చేయిం చారు. అదేవిదంగా అంకంపెల్లిలో గాలి దుమారం బీవత్సవం సృష్టించింది. చేతికొచ్చిన వరి, నేలవాలింది. మొక్కజొన్నపంటంతా కింద ్పడి అతలా కుతలమై పనికిరాకుండా పోయిందని రైతులు లబో,దిబో మన్నారు. కాటాపుసం ఏరియ పరిది గ్రామాలలో మామిడి కాయలు రాలి పోయాయని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్ లొ మామిడి కాయలు పచ్చళ్లకు విక్రయించి వచ్చిన డబ్బులతొ ఇండ్లలోనీ సమస్యలు పరిస్కారం అయేది. గాలిదుమారం చేసిన బీవత్సవం గ్రామాలలో నష్టపోయామని అంటున్నారు మండలంలొని కొన్నిగ్రాలలో ఇండ్లపై పైకప్పు రేకులు కొట్టుకపోయి పొలాల్లొ పెట్టాయి. వస్తానికి కుటుంబ సబ్యులంతా గజ,గజ వణుకుతూ,కరెంట్లులేక కటికచేకటిలొ ఉన్నారు.రాత్రి10 గంటలకు కరెంటు వచ్చింది కరెంటు లేదు చీకటిలొ మగ్గారు. అధికారుల నుంచిపోన్లు టెన్షన్ తొ తట్టుకోలేక పొరు కరెంటు అధికారులు మండల టేమ్ కాపురం పస్రాట టీము అంతాశ్రమతొ కరెంట్ సప్లాయి ఇచ్చారు. ఎంతకష్టం,అవుతుందో తెలియదు కాని కరెంటోళ్ల బాదలు అన్నీ,ఇన్నీ కావంటున్నారు. చీకటిలొ టార్చీలైటు వెలుతురులొ అడవిలొ వెతకడం ప్రాణాలకు తెగించి పోవడమె అవుతుంది. ఇప్పుడు ప్రజలకు అవగతం అవుతుంది.. కాటాపురం నుంచి ఒకబ్యాచి, తాడ్వాయి నుంచీ ఒకటీమం రాత్రీ టేమ్ లు వెతూ కోమటిపెల్లి దాకా అడవిలొ రోడ్డు వెంబటి వెతుకుతూ వేల్లారు. కరెంట్ సిబ్బంది సేవలు మరువలేనివని మండల ప్రజలు అభినందిస్తు న్నారు. బందాల, నార్లాపురంలొ పాఠశాల భవనాలు లేసిపోయయి. ఊరట్టంలొ ఇంటిపై చెట్టు పడింది పంటనేలమట్టం అయింది దామెర వాయి, అంకంపెల్లి బందాలలొ షిగ్రిగేషన్ షెడ్లు గాలికి కొట్టుకు పోయాయి. అంకంపెల్లిలొ వరి, మొక్కజొన్న పంటనష్టపోయారు.పంటచేతికి రాకుండా పోయిందని రైతులు లబొ,దిబోమని విలపించారు. పాఠశాలల భవనాలపై రేకూలు కొట్టుకు పోయయని గ్రామస్తులు, పాఠశాల యజమాన్యం తెలిపారు ఆరుభయట చెట్లకిందనె చదువులు సాగేవిదంగా ఉన్నాయన్నారు. మంలం లోని కాటాపురం, నార్లాపురం, లింగాల ఏరియాలలొ గాలిదుమారం బీవత్సవం సృష్టించిందని బాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీవర్షం వస్తె తాము ఇబ్బంది పడవలసిందె అనివిద్యార్థులు అన్నారు. కనీసం వారంరోజులైన పడుతుందన్నారు.







# ఏటూరునాగారం వార్త

## వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.



**మంగపేట ఏప్రిల్8, ప్రభాత వార్త.** మంగపేట మండలంలో సోమవారం రాత్రి కురిసిన రాళ్ల వర్షానికి పంట నష్ట పోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ టీ ఎస్ దివాకర రైతులకు తెలిపారు.రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు ఆదుకుంటామన్నారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ అన్నారు. మంగళవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్ట పోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు. అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది.
## అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ.

**మంగపేట ఏప్రిల్8, ప్రభాత వార్త** .నేటి నుండి మూడు రోజుల పాటు రెవిన్యూ, అగ్రికల్చర్ అధికారులతో నుండి స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేసి నష్టం వాటిల్లిన పంట ను పరిశీలన చేసి నివేదిక ఏర్పాటు చేస్తాం అని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మంగపేట మండలం నరసింహసాగర్,మోట్ల గూడెం,మల్లూరు, గ్రామాలలో నిన్న కురిసిన భీకర వ్నర్ష వల్ల నేలపాలు అయినా వరి పంట కొన్ని పదుల సంఖ్యల ఎకరాల్లాలో 90శాతం ధాన్యం నీలపాలు అవ్వడం వల్ల నోటిదాకా వచ్చిన పంట వరితో పాటు అన్ని పంటల నష్టాన్ని, పరిశీలించారు. మహేందర్ జి వారితో పాటు తాసిల్దార్ రవీందర్, పీ ఏ సీ ఎస్ చైర్మన్ తోట రమేష్,ఎంపీడీవో భద్ర నాయక్,ఎఓ చేరాలు, ఎంపీ ఓ మమతా తో కలిసి , పంట నష్టాన్ని పరిశీలన చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అదేవిధంగా రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క ద్రుష్టికి తీసుకెళ్లి ప్రభ్నుత్వ నుండి నష్టపరిహారం వచ్చే విధంగా చొరవ చూపుతామని రైతన్నలకు హామీ ఇచ్చారు.రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వం రైతంగానికి పంట నష్ట పరిహారం తప్పకుండ అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు హాజరయ్యారు.



# అకాల గాడుపు దుమారం

**-నేలపై పడిన భారీ వృక్షాలు**

**-మామిడి, మొక్కజొన్న పంట తీవ్ర నష్టం**

**-ఇంటిపై కప్పులు కొట్టుకుపోయిన వైనం**

*నల్లబెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

భారీ గాడుపు దుమారంతో మండలంలోని అన్ని గ్రామాలు అతలాకుతలమై ఇటు రైతులు, అటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని పలు గ్రామాల్లో ఇంటిపైకప్పులు లేచి కిందపడటంతో బాధితులు నిరాశ్రయులయ్యారు. కొన్ని చోట్ల రహదారులపై భారీ వృక్షాలు కూలిపడటంతో రైకపోకలు సుమారు నాలుగు గంటలు స్థంభించాయి. మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామంలో ఓ ఇంటిపై భారీ వృక్షం కూలి తృటిలో పెను ప్రమాదం తప్పింది. మరోపక్క వందల ఎకరాల్లో మొక్కజొన్న చేలు గాడుపు దుమారానికి నేలపై పడిింది. ఈ ఏడు గత నాలుగు సంవత్సరాల క్రితం కాసినంత మామిడి పంట రెట్టింపు కావడంతో మామిడి తోటల యజమానులు కౌలురైతులు సంతోషం వ్యక్తం చేస్తే ఆ సంతోషం గాడుపు దుమారానికి గాలిలో కలిసిపోయిందని తోటల యజమానులతో పాటు కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు వంద టన్నుల మామిడికాయ నేల రాలడంతో చేతికందాల్సిన పంట గాడుపు దుమారంతో నేలపాలై తీవ్ర నష్టం





వాటిల్లిందని మామిడి రైతులు, కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి చెందిన గొట్టిముక్కల నాగభూషణం మూడు ఎకరాలు గద్ద సారయ్య అనే రైతులకు చెందిన నాలుగు ఎకరాలు మండలంలోని వల్లె నర్సయ్యపల్లి గ్రామానికి చెందిన చిట్యాల వెంకటరెడ్డికి చెందిన మూడున్నరక ఎకరాలు, కన్నారావుపేట గ్రామానికి చెందిన వేముల సంపత్‌రెడ్డి అనే రైతుకు ఐదు ఎకరాలు, ఇదే గ్రామానికి చెందిన కశివోజుల రాజమోగిళి అనే రైతుకు మూడు ఎకరాలు, పంతులుపల్లి గ్రామానికి చెందిన సురకంటి తిరుపతిరెడ్డి, అతని సోదరుడికి సంబంధించిన మామిడి తోటలో టన్నుల కొద్ది మామిడి గాడుపు దుమారానికి నేలపాలు కావడంతో మామిడి తోట రైతులు, కౌలు రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఏడు మామిడి పంటపై మొక్కజొన్న పంటపై ఆశలు పెట్టుకున్న అన్నదాతలకు గాడుపు దుమారం ద్వారా అడియాశలయ్యాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి గాడుపు దుమారం ద్వారా పంట రాలిపోయినప్పటికి నాటి నుండి నేటి వరకు నష్టపరిహారాన్ని ఇచ్చేందుకు అప్పటి ఇప్పటి పాలకులు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులు సైతం నామమాత్రంగా పరిశీలించి నివేదికలు తయారు చేశారే తప్పా నష్టపోయిన మామిడి రైతులకు ఏ రోజు నష్టపరిహారం అందించలేదని వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం గాడుపు దుమారంతో నష్టపోయిన మామిడి, మొక్కజొన్న రైతులకు సంబంధించిన పంటలను పరిశీలించి సంబంధిత శాఖాధికారులతో నివేదికలు తయారు చేయించి త్వరితగతిన నష్టపరిహారాన్ని అందించి ఇటు మామిడిరైతు, కౌలు రైతులను, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇంటి పైకప్పులు పడిపోయిన బాధితులకు సైతం ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి పక్కా గృహాలను నిర్మించి ఇవ్వాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రగతిచక్రం అవార్డు అందుకున్న నర్సంపేట ఆర్టీసి డిపో ఉద్యోగులు

*నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*



ప్రగతి చక్రం త్రైమాసిక పురస్కారాల కార్యక్రమంలో భాగంగా నర్సంపేట డిపో ఉద్యోగి డ్రైవర్ హరిసింగ్ బస్సులో ఎక్కువ మంది ప్రయాణికులను తీసుకొని డిపో ఆదాయానికి కృషి చేసినందుకు వరంగల్ రిజియన్ అధికారుల సమక్షంలో అవార్డు అందజేశారు. ఎక్కువ ఇన్సెంటివ్ తీసుకొని డిపో ఆదాయం తీసుకున్న డ్రైవర్ హరిసింగ్‌ని డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటి ఆర్ఎం(ఓ.అండ్.ఎం) భాను కిరణ్, మహేష్‌కుమార్, పీవో సైదులు, డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఎంఎఫ్ ప్రభాకర్, ఎస్‌డీఐ వెంకటేశ్వర్లు బండి బాబు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణి

*నల్లబెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ మేడవరపు కమలాకర్‌రావుకి సీఎం సహాయనిధి చెక్కును నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో మాలోతు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మాలోతు మోహన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య బొసింగ్, నారక్కపేట విద్యా కమిటి మాజీ చైర్మన్ కోడూరు రాయసాబ్ పాల్గొన్నారు.

## 356 సర్వేలోని రైతులకు న్యాయం చేయాలి

**-సిపిఎం రాష్ట్ర నాయకులు నాగయ్య**

*చెన్నారావుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*



చెన్నారావుపేట మండలంలోని 356 నెంబర్ సర్వేలోని భూముల రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.నాగయ్య అన్నారు. ఈ మేరకు ఈ సర్వే నెంబర్‌లోని రైతులకు పాస్ బుక్కులు ఇవ్వాలని అలాగే లింగగిరిలో వేసిన గుడిసె వాసులకు పట్టాలివ్వాలంటూ చెన్నారావుపేట తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగయ్య మాట్లాడుతూ ఎన్నో యేండ్లుగా ఈ సమస్య పెండింగ్‌లోనే ఉందన్నారు. చెన్నారావుపేట, నెంబర్‌వన్ కాలని, ఖాదర్‌పేట, జోజిపేట తదితర గ్రామాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నా వారికి పట్టాదారు పాసుపుస్తకాలు మాత్రం రావడం లేదన్నారు. దీంతో రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, పంట రుణాలు, వంటి ఎన్నో అవకాశాలను కోల్పోయారన్నారు. గత ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ హయాంలోనే పేదలందరికి భూములు పంచారని అలాంటి వారి సమస్యలు నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే లింగగిరి గ్రామంలో అర్హులైన గుడిసెవాసులకు పట్టాలిచ్చి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరి చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ ఫణికుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, ఏరియా కమిటి కార్యదర్శి నమిండ్ల స్వామి, పరికి మధూకర్, మండల నాయకులు జన్ను రమేష్, బిల్లా భూపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, అబ్బదాసి అశోక్, తేనూరి యాకయ్య, రాజు, ముర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పేదవాళ్లు సన్నబియ్యం తినాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-జిల్లాలో సన్నబియ్యం పథకం విజయవంతంగా నిర్వాహణ**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-లబ్దిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి



మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీలో లంబాడా సామాజిక వర్గానికి చెందిన భానోతు మోనిక కిషన్ నాయక్ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భోజనం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..అద్దె ఇంట్లో నివసిస్తూ ఆటో, కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉగాదిన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్లలో ఆనందాన్ని స్వయంగా చూశానని ఎమ్మెల్యే అన్నారు. సన్నబియ్యం లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మోనిక. కిషన్ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం కిషన్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్ధేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలి

**-డిప్యూటి డీఎంహెచ్‌వో డా.ప్రకాష్**

*చెన్నారావుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

వైద్య సిబ్బంది వారికి నిర్ధేశించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డా.ప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను వాక్సిన్, నిలువ ఉండే గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామాలలో ప్రజలకు



అందుబాటులో ఉండి వారికి కేటాయించిన ఏఎన్‌సి, టార్గెట్లు పూర్తి చేయాలన్నారు. చిన్న పిల్లలకు టీకాలు సకాలంలో వేయించాలని సూచించారు. వేసవి కాలంలో ఎండల తీవ్రత పెరిగినందున ఆయా సబ్ సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు మందులు అందు బాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ ఆయన వెంట డిపిఎంవో జయరాజు, సిహెచ్‌వో భద్రయ్య, హెచ్ఈవో వసంత, ఎంఎల్‌హెచ్‌పి డా.సహజ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బల్దియా కార్యాలయం లో ఆకస్మిక తనిఖీ లు నిర్వహించిన మేయర్

### మేయర్ ఛాంబర్ ప్రాంతం లోని సెల్లార్ తో పాటు వివిధ సెక్షన్ల సందర్శన.

### సిబ్బంది విధి నిర్వహణను అడిగి తెలుసుకున్న మేయర్....

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

బల్దియా ప్రధాన కార్యాలయం లో మంగళ వారం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా మేయర్ ఛాంబర్ కింది వైపున గల సెల్లార్ ఏరియా తో పాటు కార్యాలయం లోని ఇన్ వార్డ్ కంట్రోల్ రూమ్ ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ జనన మరణ ధృవీకరణ సెక్షన్ పెన్షన్ సెక్షన్ అకౌంట్స్ సెక్షన్ లలో క్షేత్ర స్థాయి లో పర్యటించి జాబ్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా మేయర్ ఛాంబర్ ఉన్న సెలార్ ప్రాంతం లో మేయర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి అక్కడ పార్కింగ్ చేసి ఉన్న వాహనాల సమాచారాన్ని అడిగి తెలుసుకొని కార్యాలయ సిబ్బంది కార్పొరేటర్ల వాహనాలు కాకుండా ఇతర ప్రయివేట్ వాహనాలు సెల్లార్ లో పార్కు చేయడానికి వీలు లేదని అన్నారు. సెల్లార్ లో ఉన్న చెత్త.వెంటనే తొలగించాలని ఆదేశించారు. అనంతరం ప్రధాన కార్యాలయంలోని ఇన్ వార్డులో సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి వారు చేపట్టే జాబ్ చార్ట్ ను అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించకుండా సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యర్ల వహించకుండా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారుల కు వచ్చే అనుమానాలను ఏ విధంగా నివృత్తి చేస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బర్త్ !! డెత్ సెక్షన్ లో పర్యటించి జనన మరణ నమోదు సంబంధించిన ఆఫ్ లైన్ ఆన్ లైన్ రికార్డుల ను పరిశీలించి నిబంధనల ప్రకారం విధిగా నిర్వహించాలని, నాన్ అవలబిలిటీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే దరఖాస్తు లతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ అందించే సర్టిఫికెట్ల సంబంధిత సమాచారాన్ని నమోదు చేస్తూ రికార్డు నిర్వహించాలని మేయర్ అన్నారు. అనంతరం పెన్షన్ సెక్షన్ ను సందర్శించి బల్దియా తరఫున ఎంతమందికి పెన్షన్ అందజేస్తున్నారు? ఎంతమంది కొత్తగా నమోదు చేసుకున్నారు? సంబంధిత సమాచారాన్ని సూపరిండెంట్ ను అడిగి తెలుసుకున్నారు ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ లో సిబ్బందికి కేటాయించిన విధి నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణలో గల షి టాయిలెట్ ప్రాంతాన్ని మేయర్ పరిశీలించారు. అనంతరం అన్ని విభాగాల అధికారులతో మేయర్ సమావేశమై ఆకస్మికంగా తనిఖీలో గుర్తించిన ఇంజనీరింగ్ పనులు, పరిపాలన భవనాన్ని కలరింగ్ చేయాలని ఆదేశించారు. కార్యాలయంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని అన్నారు. సిటిజన్ చార్టర్ ఖచ్చితంగా అమలు చేస్తూ నగర ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం నిర్వహిస్తుక్కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ, నవీకరణ పనులను మేయర్ పరిశీలించి సమర్థంగా నిర్వహించుటకు ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు మేయర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఏం హెచ్ ఓ డా. రాజేష్ హెచ్ ఓ లు రమేష్ లక్ష్మా రెడ్డి జే ఏ ఓ జగదీశ్వరి సూపరిండెంట్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# నేలకొరిగిన అరటి తోఈదురు గాలుల బీభత్సం

### సుమారు 6 లక్షలు పంట నష్టంకన్నీళ్లు పెట్టుకున్న బాధిత రైతులుప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి.. ఈ బీభత్సానికి కొన్ని రోజుల్లో చేతికొచ్చే పంట చేజారిపోయింది.. ఈదురు గాలులతో అరటి పంట నేలకొరిగిన ఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సోమవారం సాయంత్రం వీచిన బలమైన ఈదురు గాలులకు అరటి పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. సోమవారం సాయంత్రం విపరీతమైన ఈదురు గాలులు వీచాయి. మండల కేంద్రానికి చెందిన పిట్టల సురేష్, నారాయణ లకు సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో వేసిన అరటి పంటకు నష్టం వాటిల్లింది. గాలులకు అరటి చెట్లు నేలకూలిపోయాయి. అరటి గెలలు పక్వానికి రాకముందే నేలకొరిగి పోవడంతో తీవ్రనష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. తాము మూడు ఎకరాల్లో అరటి తోట సాగు చేస్తున్నారని, ఇంకో 30 రోజుల్లో చేతుకొచ్చే అరటి గెలలు నేలకొరగడంతో తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని రైతులు కన్నీరు పెట్టుకున్నారు. మంత్రి సీతక్క కరుణించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అరటి తోటను సందర్శించి రిపోర్టు పంపి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతులు వేడుకున్నారు.





# పలు పాఠశాలల్లో ట్వినింగ్ కార్యక్రమం

*పర్వతగిరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్, కవల పాఠశాలలయిన యూపిఎస్ బూరుగుమల్ల, యూపిఎస్ అన్నారం, యూపిఎస్ దౌలత్నగర్ పాఠశాలలో ట్విన్నింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లింగారెడ్డి మాట్లాడుతూ ట్విన్నింగ్ ప్రోగ్రాం వల్ల ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం అవుతాయని దీనికి మన మండలంలోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు సహకరించాలని కోరారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేసి వచ్చే సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్లను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్, సోమేశ్వర్, మదిలిమాయే, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొని పాఠశాల పరిసరాలను మౌళిక వసతులను, బోధన పద్ధతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.






# తాగునీటి వసతి ఏర్పాట్ల పరిశీల ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ సునీత

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని బూరుగుపేట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గల ఊట్లతోగు గొత్తికోయ గూడెంను పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



ఆదేశాల మేరకు మంగళవారం ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ సునీత సందర్శించారు. సుమారు 10 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతంలో బండిపై వెళ్లిన డిఈ సునీత ముందుగా గ్రామస్తులతో మాట్లాడి తాగు నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తాగు నీటి సమస్య పరిష్కారం కొరకు చేపట్టవలసిన ఏర్పాట్లను పరిశీంచారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. గొత్తికోయ గుడాల్లో తాగు నీటి సమస్య ఉండకూడదనే ఉదేశ్యంతో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గొత్తికోయ గుడాల్లో పర్యటించడం జరుగుతుందని, అందులో భాగంగానే తాము ఊట్లతోగు గొత్తికోయ గూడెంను సందర్శించటం జరిగిందని అన్నారు. తాగునీటి వసతి కల్పించేందుకు ఏర్పాట్లను పరిశీలించటం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ప్రవీణ్ ఉన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు

*సంగెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి నిధుల ద్వారా మంజూరి అయిన ఐదు లక్షల నిధులతో సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామ పరిధిలో మైనల రవీందర్, ఇటుకాల సుమన్ ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెఇ ఏ.సుమన్, ఏఈ అభిరామ్ సమక్షంలో తీగరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందికొండ వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడు తూ తీగరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని సీనియర్ నాయకుల అందరి సమక్షంలో పార్టీని బలోపేతం చేసి రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపిటిసి అభ్యర్థులను అధిక మెజార్టితో గెలిపించుకుంటామని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సంరక్షణతో తీగరాజుపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఆదర్శంగా ఉంచుతామని ఆయన తమ సందేశంలో పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతిపక్షాలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుజుగుత్త రమాగోపాల్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఇటుకాల రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా నాగమురళి, కాపులకనపర్తి సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటుకాల వీరయ్య, కరుజుగుత్త గోపాల్, మాజీ సర్పంచ్ మైనాల చంద్రయ్య, సంగెం మండల మాజీ కిసాన్ సెల్ అధ్యక్షుడు నాంపెల్లి రాంబాబు, కాంగ్రెస్ గ్రామ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు మోడెం రాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు కరుజుత్త రమ రాంబాబు, మాజీ ఉపసర్పంచ్ సోలగూడి రఘు, కాంగ్రెస్ మండల నాయకులు హింగె కిషన్, బండారి రాము, రంగరాజు మహేష్‌చంద్ర, బుట్టి కుమార్, కాంగ్రెస్ యువజన నాయకులు ఇటుకాల సురేష్, సోలగూరి ప్రవీణ్, ఇటుకాల ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# బీడు భూములను సాగు చేసింది కేసీఆర్

**- రజతోత్సవ సభను విజయవంతం చేయండి**

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*నర్మెట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*



తెలంగాణ తెచ్చింది... తెలంగాణ బీడు భూములను గోదావరి జలాలతో సస్యశ్యామలంచేసి దండగన్న వ్యవసాయాన్ని పండుగ చేసింది కేసీఆర్ అని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. నర్మెట మండలకేంద్రంలోని వినాయకగార్డెన్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అతిథిగా హాజరైన ఆయన నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ సభను విజయవంతం చేయాలని, ఆదిశగా ప్రతి కార్యకర్త నాయకుడు కృషి చేయాలని ప్రతీగ్రామం నుండి కార్యకర్తలను నాయకులను అధిక సంఖ్యలోసభకు చేర్చాలని అన్నారు. సభకు వాహన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని గ్రామ గ్రామాన సీనియర్ నాయకులతో పార్టీ జెండాను ఆవిష్కరింపజేసి సభకు బయలుదేరాలని తెలిపారు. రైతుల పొలాలు ఎండుతున్న కాంగ్రెస్ పట్టడం లేదని రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం నేర్పుతారని తెలిపారు. ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండ కట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల అధ్యక్షులు చింతకింది సురేష్, పింగళి జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగారావు, ఇమ్మడిశ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్దిరాజు రెడ్డి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు తేజావత్ గోవర్ధన్, మాలోత్ శ్రీనివాస్, ఎండి. గౌస్, మంకెన ఆగిరెడ్డి, వెంకటరమణారెడ్డి, సుధాకర్, రాజలింగం, చిలువేరు లింగం, రామిని శివరాజు, ఏ కమలాకర్ రెడ్డి, నక్కల రవితోపాటు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయ యాత్రకు భారీగా తరలిరండి

*జనగామ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*



ఈనెల 12వ తేదీ శనివారం సాయంత్రం 5గం"లకు జనగామ జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు అత్యంత వైభవోపేతంగా జరగనున్న వీర హనుమాన్ విజయ యాత్రకు భారీ సంఖ్యలో హిందువులు పాల్గొనవలసిందిగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు మంగళవారం పిలుపునిచ్చారు. ఈ విజయ యాత్రకు ప్రముఖ ధార్మిక పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీరధర్మజ స్వామి వారు పాల్గొనగా, ముఖ్య వక్తగా వందేమాతరం ఫౌండేషన్ చైర్మెన్, వందేమాతరం రవీందర్ తన ప్రసంగంతో అలరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతీ హిందువు తమ బాధ్యతగా పాల్గొని భారీ విజయవంతం చేసి హిందువుల చైతన్యాన్ని, ఐఖ్యతను చాటిచెప్పాలని విహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర హనుమాత్ వీరత్వాన్ని, శౌర్యాన్ని, బలాన్ని, సేవా తత్వాన్ని ప్రజల్లోకి తీసుకువెల్లేందుకు, ధార్మిక చైతన్యాన్ని నింపేందుకు ఈ విజయయాత్ర దోహదపడుతుంది, తప్పనిసరిగా ప్రతీహిందువు తప్పకుండా పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ, ఉపాధ్యక్షులు బచ్చు బాలనారాయణ, కార్యదర్శులు చిలువేరు హర్షవర్ధన్, మాసరాజు, సభ్యులు గుజ్జుల కుమారస్వామి, దిడిగం లక్ష్మణ్ శివరామ్, ఉల్లెంగుల రాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే మద్దతు ధర

*బచ్చన్నపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*



ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యంను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి తెలిపారు. మంగళవారం మండలంలోని కట్కూర్, బండనాగారం గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్‌తో కలసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యమును తక్కువ ధరకు దళారులపాలు చేయకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎన్‌టి. ప్రకాష్‌రావు, కొడవటూర్ సిద్దులగుట్ట,చైర్మెన్ ఆముదాల మల్లారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు బెజాడి సిద్దులు, గడిపె ప్రభాకర్,కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు నూకల బాలరెడ్డి, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, సినియర్ నాయకుడు నిడిగొండ శ్రీనివాస్, ఇజ్జగిరి రాములు, కట్కూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పుట్ట నర్సింహులు, విఎస్ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వంగ సురేందర్ రెడ్డి,బండనాగారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, నాయకులు బొడ్డు యదయ్య, గొడుగు కనకరావు, గంజీ గోపాల్, జిల్లా సందీప్, మాల్యాల అఖీల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలు తిప్పికొట్టాలి

*బచ్చన్నపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమం జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది డప్పు చప్పులతో పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మహనీయులు డాక్టర్ భీమ్రావు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గురించి గల్లి గల్లి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ చైతన్యవంతం చేశామన్నారు. అనంతరం బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి కార్యక్రమానికి ఇన్చార్జిగా వచ్చిన ఆగంరెడ్డితో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో సిద్దులగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు అక్కిరెడ్డి శ్రీధర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జంగిటి విద్యానాద్, ఇజ్జగిరి రాములు,ఆరుగోండ పరుశరాములు, ఆగయ్యగౌడ్, అల్వాల ఎల్లయ్య, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, సినియర్ నాయకుడు నిడిగొండ శ్రీనివాస్, ఇజ్జగిరి రాములు, కట్కూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పుట్ట నర్సింహులు, విఎస్ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వంగ సురేందర్ రెడ్డి,బండనాగారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీదర్ రెడ్డి,నాయకులు బొడ్డు యదయ్య,గొడుగు కనకరావు, జిల్లా సందీప్,మాల్యాల అఖీల్ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సెల్ అధ్యక్షులు,నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

*నర్మెట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*

జై బాబు జై భీమ్ జై సంవిధానం రాజ్యాంగ పరిరక్షణ నినాదంతో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, మండల ఇన్చార్జి శ్రీనివాస్ మోటే శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా అమ్మపురం నుండి గుంటూరుపల్లి వరకు సాగిన పాదయాత్రలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు గొల్లపల్లి కుమారస్వామి, చెవుల పరశురాములు, దేవులపల్లి భాగ్యలక్ష్మి, బైరగోని అంజయ్య, వంగ భూపాల్ రెడ్డి, గొల్లపల్లి బాలచందర్, కన్నబోయిన రామకృష్ణ, బండి అశోక్, పండ్ల బాల నర్సు, బుర్ర రాజు, మార్క చంద్రకళ, వంగాల గోవర్ధన్ ప్రజ్ఞాపురం శ్రీధర్, నర్సింగరావు, వైద్యం భూమయ్య, గంగం సుధాకర్‌రెడ్డి, కుంటి అంజయ్య, మామిడాల కృష్ణ, బాల్ సింగ్, చరణ్, వడిపల్లి రాజు, శంకర్‌నాయక్ మార్క భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీల్లో డీపీఓ ఆకస్మిక తనిఖీ..

*తరిగొప్పుల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*



తరిగొప్పులమండల పరిధిలోని అబ్దుల్‌నాగారం, అంకుశాపూర్ గ్రామాలలో జిల్లా పంచాయతీ అధికారిణి నాగపురి స్వరూప మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాల యంలో పలు రికార్డులను పరిశీలించారు. పారిశుద్ధం, అభివృద్ధి తదితర కార్యక్రమాలపై పంచాయితీ సెక్రెటరీలను అడిగి తెలుసుకున్నారు. అంకుషాపూర్ గ్రామంలో ప్రభుత్వస్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం జరుగుతోందన్న ఆరోపణ మేరకు నిర్మాణం జరుగుతున్న స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, కార్యదర్శులు మహేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- వేసవిలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి**

**- సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి**

*రఘునాథపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*



సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని. వేసవి సెలవు దినాలలో విద్యార్థిని విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం రఘునాథపల్లి మండలం కంచనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని మరికొందరికి అవగాహన కల్పించాలన్నారు. చదువుకున్న వాళ్ళు కూడా ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. కొరియర్ పేరుతోను మోసాలు జరుగుతున్నాయన్నారు. లోన్ యాప్, లాటరీల పేరుతోను డెబిట్ కార్డ్ మోసాలుకు జరుగుతున్నాయని వాటిపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ ఫోటోలను చూపి ఆకర్షణలోనై మోసపోతున్నారన్నారు. నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.సైబర్ నేరగాల నుండి ఫోన్ వస్తే సమాచారం పోలీసులకు ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు వాహనాలు నడపవద్దని త్రిబుల్ రైడ్ చేయవద్దని వేసవి సెలవుల్లో చెరువులో ఈతకు పోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కూల్ వర్కర్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

నర్సంపేట, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ వర్కర్లకు తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ పేరుతో విద్యా సంవత్సర ప్రారంభంలో కమిటీ తీర్మానం ప్రకారం స్కూల్ స్వీపర్లను నియమించుకుందని అప్పటి నుండి ఈ రోజు వరకు తొమ్మిది నెలలు గడిచి వేసవి సెలవులు వచ్చే సరికి కూడా ఒక్క పైసా రాలేదని విద్యార్థుల సంఖ్యకనుగుణంగా జీరో నుండి 30మంది విద్యార్థుల సంఖ్య ఉంటే



రూ.3వేలు, 30 నుండి 60కి పైగా ఉంటే 12వేల వేతనాలు ఇస్తామని చెప్పి నియామకం చేసుకుని ఇప్పుడు ఎంత మంది విద్యార్థులు ఉన్న మూడు వేల రూపాయలు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజాప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది నెలల నుండి జీతాలు లేకుండా పనిచేస్తే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని అన్నారు. జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, వర్కర్లు గొర్రె విజయ, రమాదేవి, లక్ష్మి, ఖతాజీ, మౌనిక, విజయ, సుజాత, పూజిత, బేతం రేణుక, బేబీ, ఎల్లమ్మ, కనకమ్మ, జయలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త)

పట్టణంలోని 21వ వార్డుకు చెందిన కొయ్యడి విజయలక్ష్మి మరణించగా వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళ్లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూంపల్లి దేవేందర్‌రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ కౌన్సిలర్ మెరుగు సాంబయ్య, గాజుల రమేష్, నర్సంపేట పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షుడు ఒర్సు సాంబయ్య, నర్సంపేట పట్టణ కార్యదర్శులు నాడెం నాగేశ్వర్, చిప్ప నాగ, నర్సంపేట పట్టణ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, 8వ వార్డు అధ్యక్షుడు గిరగాని రమేష్, 14వ వార్డు అధ్యక్షుడు డిష్‌బాబా, 20వ వార్డు అధ్యక్షుడు రామగోని శ్రీనివాస్, బైరి మురళి, మేడం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి

**- వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి**

దుగ్గొండి, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త)



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని డిఎంఅండ్ హెచ్‌వో డా.సాంబ శివరావు అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను ఓపీ గదిని, ఫార్మసిస్టు గదిని, ప్రసవాల గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. వేసవిలో ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు పనులు చేసుకోవాలన్నారు. ప్రజలు చల్లటి పూటలో పనులు చేసుకుంటే వడదెబ్బ తగలదన్నారు. బయటికి వెళ్లే ముందు కాటన్ దుస్తులు వేసుకొని వెళ్లాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రభుత్వ ఆసుపత్రిలో సబ్ సెంటర్‌లో ఆశాల వద్ద అందుబాటులో ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలకు టీకాలు తప్పకుండా వేయించాలన్నారు. క్షయ వ్యాధి గ్రస్తులు తప్పకుండా మందులు వాడాలన్నారు. అనంతరం ఆశాల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఈదురుగాలులకు ఆసుపత్రి ముందు ఉన్న చెట్టు విరిగి పడటంతో వెంటనే తొలగించాలని సిబ్బందికి సూచించారు. డా.రాకేష్, భరత్‌కుమార్, పృథ్వీరాజ్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, స్టాఫ్‌నర్సు సబిత, జ్యోతి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు రజిత, సరస్వతి, విజయలక్ష్మి, ప్రభావతి, సునిత కోమల, హెల్త్ అసిస్టెంట్లు రహెమాన్, హరికృష్ణ, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే లక్ష్యం

నర్సంపేట, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త)

తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పోరాడుతామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగాని ప్రవీణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా మూడవ మహాసభల సమావేశం స్థానిక మేర భవన్‌లో ఎండి యాకుబ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో అసంఘటిత కార్మిక రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికుల కోసం కార్మికుల చేత కార్మికుల కష్టంతో ఏర్పాటు చేసుకున్న నిధుల ద్వారా నడపబడుతున్నటువంటి కార్మిక శాఖకు కార్మికులే పెద్ద నిధి వారి కష్టం వారి శ్రమే ఆ శాఖలో వస్తున్న నిధులు, కార్మికులు తమ శ్రమను రక్తంతో నడిపించి అంతస్తుల కొద్ది అందమైన భవనాలు నిర్మిస్తూ ఆ నిర్మాణాల




ద్వారా వస్తున్నటువంటి 1 శాతం సెస్ ద్వారా జమవుతున్న వందల వేల కోట్ల రూపాయల నిధి కార్మికుల కుటుంబాలకు ఆసరగా నిలబడుతున్నది భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులను గుర్తించి వారికి కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులను జారీ చేయడంతో పాటు కార్మికులకు గుర్తింపు పాస్‌బుక్‌లను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పాస్‌బుక్‌ల ద్వారా నిజమైన కార్మికులు ప్రతి రోజు పని స్థలాల వద్ద మేస్త్రీ లేదా యజమానితో హాజరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని ఆ విధంగా 90 రోజులకు పైబడి కార్మికుడు పనిదినాలకు హాజరైన కార్మికునికి మాత్రమే సంక్షేమ పథకాలు అమలు చేయవలెనని నిబంధన ఉందన్నారు. కార్మికుల పక్షాన నిలబడి సంక్షేమ బోర్డు కాపాడుకొని కార్మిక చట్టాలు పట్టిష్టంగా అమలు అయ్యేలా చూడటమే మా ప్రధాన కార్యవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గన్నారపు రమేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్ల దేవేందర్‌రెడ్డి, సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శులు పలాస ప్రసాద్, షేక్ బాష్మియా, ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు డిప్యూటీ జనరల్ సెక్రటరీ, గుంపెల్లి మునీశ్వరుడు, ఏటిసి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అక్కపెల్లి రమేష్‌తో పాటు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ఆఫీస్ బ్యారర్స్ కార్యవర్గం జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త)



వేసవిలో నీటి ఎద్దడి లేకుండా సంబంధిత శాఖాధికారులు తక్షణ చర్యలు తీసుకొని ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్, ఎంపిడివోలతో, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అమృత్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నర్సంపేట, నెక్కొండ మార్కెట్ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్, హరీష్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు దేవేందర్‌రెడ్డి, అజహర్, పబ్లిక్ హెల్త్ డీఈ రవీంద్రనాథ్, అన్ని మండలాల ఎంపిడీవోలు, ఏఈలు పాల్గొన్నారు.

## అబకాస్ నేషనల్ లెవల్స్‌లో ప్రతిభ కనబరిచిన బాలాజీ విద్యార్థులు

నర్సంపేట, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త)

అబకాస్ నేషనల్ లెవల్స్‌లో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థులు అత్యంత ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.జ్యోతి తెలిపారు. అబాకస్ పోటీలలో బి.అంజుప్రియ జూనియర్స్ లెవల్స్-1 విభాగంలో స్టార్ అవార్డు సాధించారు. స్టార్ జూనియర్ లెవల్ విభాగంలో జె.తన్వేస్(2వ తరగతి) స్టార్ అవార్డు, ఆన్‌లైన్ అబాకస్ పోటీలలో జె.అర్జున్ మహదేవ్ మెడల్స్‌ను సాధించారు. జోనల్ లెవల్స్‌లో జరిగిన అబాకస్ లెవల్స్-2 కాంపిటీషన్ స్టార్ జూనియర్స్ విభాగంలో శాన్వీ శేఖర్ (2వ తరగతి) యం.దైవిక్ (1వ తరగతి) విద్యార్థులు సిల్వర్ మెడల్స్ సాధించారు. జూనియర్స్ విభాగంలో జె.జెహాంక్(4వ తరగతి), యండి.ఖాజా (4వ తరగతి) విద్యార్థులు గోల్డ్ మెడల్స్, శ్రాశీక్‌రాజ్ (3వ తరగతి) విద్యార్థి సిల్వర్ మెడల్స్ సాధించారు. సీనియర్ విభాగంలో ఎల్.ధనశ్రీ (5వ తరగతి) గోల్డ్ మెడల్స్, డి. అభినవ్(5వ తరగతి) సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ సాధించిన విద్యార్థులను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ డా.ఏ.వనజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి డా రాజేశ్వర్‌రెడ్డి, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఆర్.జ్యోతి, అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల జి.భవాని, సిఏవో సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలి

*భూపాలపల్లి, ఏప్రిల్ 08, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట సిలిండర్ గ్యాస్ ధర 50 రూపాయలు పెంచడం దారుణం అన్నారు. పేద ప్రజలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతుంటే ఆదుకోవాల్సినటువంటి ప్రభుత్వాలు ఇష్టనూ సారంగా ధరలు పెంచుకుంటూ పోతున్నారని అన్నారు. ధరలను అదుపు చేయలేని కేంద్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి అని కోరారు. పండించిన పంటకు గిట్టు బాటు ధర లేక, రోజువారి కూలీ వేతనం పెరగలేక నాన్న అవస్థలు పడుతుంటే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిత్యవసల ధరలను పెంచుకుంటూ పేద ప్రజలను రోడ్డు మీద పడేలా




చేస్తుందన్నారు. వెంటనే గ్యాస్ సిలిండర్ ధరలను, నిత్యవసరాల ధరలను తగ్గించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేముల శ్రీకాంత్,నేరెళ్ల జోసెఫ్,అస్లాం, మంచినీళ్ల వైకుంఠం, దొంతరబోయిన హరీష్ శివ కృష్ణ, మేడి శేఖర్,గోలి లావణ్య, పుప్పాల వనిత, గడ్డం సరూప, పల్లెల రజిత, వాసం రజిత, పోతుగంటి స్వప్న, ఇటుకల శ్రీలత, సుభద్ర, పాండవుల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలో పాదయాత్ర

*భూపాలపల్లి, ఏప్రిల్ 08, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని 4, 23, 24, 25 వార్డులు రాజీవ్ నగర్, కారల్ మార్క్స్ కాలనీలల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పాల్గొన్నారు. ముందుగా బాపూజీ, అంబేద్కర్, భారత రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు ఎమ్మెల్యే పూల మాల వేసి యాత్రను ప్రారంభించారు. యాత్ర అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష ్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షి గా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షి గా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. పాదయాత్ర సాగుతున్న క్రమంలో కాలనీ వాసులు కొంతమంది వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే వెంట పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఘనంగా చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందజేసిన పాఠశాల యాజమాన్యం**

*గణపురం ఏప్రిల్ 8 ప్రభాత వార్త*




మండలంలోని చెల్పూర్ఎంజీఎం పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. 2024 2025 విద్యాసంవత్సరానికి గాను ప్రీ ప్రైమరీ యూకేజీ క్లాస్ విద్యార్థులు ,ప్రైమరీ ఫస్ట్ క్లాస్ లో అదేవిధంగా ప్రైమరీ 5వతరగతి విద్యార్థులు హై స్కూల్ 6వ తరగతి లోకి ప్రవేశిస్తున్న తరుణంలోవిద్యార్థులకు క్యుమిలేటివ్ రికార్డ్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి, ప్రీ ప్రైమరీ కి నూతన పాఠశాల గదులను ఏర్పాటు చేసి అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ఖీ"గో బ్యాక్ టు నేచర్ఖీ" అనే నినాదంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలనే సదుద్దేశంతో నూతన గదుల ప్రారంభోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,పట్టుదల,వినయం, విధేయతతో చదువునభ్యసించాలని ఎంజీఎం పాఠశాల చెల్పూర్ చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరప్రదాయనిగా ఉంటూ ఎంతోమంది మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తుందని ప్రతి విద్యార్థి వారి జీవితంలో ఉన్నత ఆశయాలు, లక్ష్యాలు సాధించే విధంగా ఉత్తమ టీచర్లచే గుణాత్మక విద్యను అందిస్తున్నామని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యాభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా అన్ని తరగతుల విద్యార్థులకు ఐఐటీ టాపర్స్ అకాడమీ, విశ్వం ఎడ్యూటెక్ అబాకస్ వారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, జిజు భాయ్ ట్రైనర్ రమ్యకృష్ణ తో పాటు మిగతాఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు మహాదేవపూర్‌లో గ్రామసభ

*మహాదేవపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

మహాదేవపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో నేడు బుధవారం ఉదయం 11గంటలకు చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ అధికారులు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. మహాదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎర్ర చెరువు డిస్టిబ్యూటరీలు మరియు మైనర్ల తవ్వకం కొరకై మహాదేవపూర్ శివారు మరియు కొత్తపేట శివారులలో భూసేకరణ జరుపుటకు గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ అధికారులు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మాదే

**-ప్రధానోపాధ్యాయురాలు పి.సరిత**

**-జెడ్పిహెచ్ఎస్‌లో బడిబాట కార్యక్రమం ప్రారంభం**

**-అడ్మిషన్ల కొరకు వినూత్న కార్యక్రమం**

*మహాదేవపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో మంగళవారం రోజున స్థానిక ఎంఈఓ బాల్నే ప్రకాష్ బాబు చేతుల మీదుగా బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ 2025 26 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో నూతన విద్యార్థులను చేర్చుకొని నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఇందుకోసం వినూత్న కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను చేర్చుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు పి.సరిత గారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులను మా పాఠశాలలో చేర్పిస్తే నాణ్యమైన విద్యతోపాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మాదే అని అన్నారు. మాపై నమ్మకంతో తల్లిదండ్రులు మా పాఠశాలలో అడ్మిషన్స్ చేపించి మాపై బాధ్యత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణానికి రూ లక్ష విరాళం

*చిట్యాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త;*

మండలం లోని నవాబుపేట గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి గ్రామానికి చెందిన కాలువ శ్యాంసుందర్ రెడ్డి రూ లక్ష విరాళాన్ని అందజేశా రు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి సభ్యులు మోతుకూరి నరేష్, బిల్లా సత్యనారాయణ రెడ్డి, మందల రాఘవరెడ్డి, కాల్వ సమ్మిరెడ్డి, బొమ్మ శంకర్ , కొక్కుల సారంగం, ముత్తుకూరి రాజు, చెక్క నరసయ్య, సర్వ శరత్ కుమార్, తీగల నాగరాజు, అనగాని రాజయ్య, తిప్పన వేణి రవి, ప్రధాన అర్చకులు రఘునందన్ దాతలు ఉన్నారు.



# మహాత్మాగాంధీ ,అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం

**బొమ్మపూర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్**

*మహాదేవపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామంలో బుధవారం రోజున ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాణి బాయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మండల



బ్లాక్ మైనార్టీ అధ్యక్షులు అశ్రార్ ఖురేషి, సమ్మయ్య, సీనియర్ నాయకులు వామన్ రావు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శంకరయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మెసినేని కృష్ణారావు, మండల మహిళా అధ్యక్షురాలు బందెల సత్తమ్మ, కుంభం పద్మ, బుర్రి శివరాజు, దాగం సంతోష్, మహేష్ రెడ్డి బొమ్మపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొని పాద యాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు..మహాత్మాగాంధీ ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం. ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు ఎస్టీ సెల్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# నేటి యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

**-జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నర్సింహస్వామి**



మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్8,ప్రభాతవార్త: నేటి యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నర్సింహస్వామి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వార్థపరులు తమ సుఖం కోసం జీవిస్తారని, సామాన్యులు తమ కుటుంబ సంక్షేమం కోసమే మనుగడ సాగిస్తారని, మహనీయులు మాత్రం సమాజ కళ్యాణం కోసం తమ జీవితాన్ని అర్పిస్తారన్నారు. అట్టి మహనీయుల జీవిత చరిత్రలు సామాన్యులకు, ముఖ్యంగా యువతి యువకులకు మార్గదర్శకాలని అన్నారు. చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక్క దళితుల, భారత పీడిత ప్రజల విమోచనే కాకుండా ఆయన ఆఫ్రికా ఖండంలోని వివిధ నల్లజాతీయులకు, అమెరికాలోని ఆఫ్రో అమెరికన్లకు, ఐరోపా దేశంలోని రోమాలకు, జపాన్‌లోని బురాకుమిన్‌లకు స్ఫూర్తి ప్రధాత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, వ్యాసరచన పోటీల సమన్వయ కర్త వనగంటి శుభ, ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజలతో పాటు జిల్లాలోని వివిధ మండలాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



## వరి పంట నష్ట వివరాల సేకరణ

**-నివేదికను ప్రభుత్వానికి పంపి రైతులకు న్యాయం చేస్తాం**

**-వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి**

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్8,ప్రభాతవార్త:



గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి మండలంలోని పలు గ్రామాల రైతుల వరిపంట నెలకొరిగి నష్టం జరుగుడంతో మంగళవారం పంటపొలాలను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి తెలిపారు. స్థానిక ఇందిరానగర్ గ్రామపంచాయతీ పరిధిలో వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. పంట నష్ట వివరాలను అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

## విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్8,ప్రభాతవార్త:




విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా కృషిచేయాలని అర్జున అవార్డు గ్రహీత జీవంజి దీప్తి అన్నారు. మంగళవారం స్థానిక కృష్ణకాలనీలోని శ్రీచైతన్య కళాశాలలో ఇటీవల ఐఎన్‌టీఎస్‌వో సెకండ్ లెవల్ పరీక్షలో 342మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించగా వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మధు మాట్లాడుతూ జనవరిలో జరిగిన సెకండ్ లెవల్ పరీక్షలో 542మంది పాఠశాల నుండి హాజరు కాగా 342మంది సెకండ్ లెవల్‌లో అర్హత సాదించారన్నారు. అందులో ఒక మెగా గ్రాండ్ ప్రైజ్ లాప్‌టాప్ ప్రణవ్‌మలాని, ఆల్ ఇండియా ఫస్ట్ ప్రైజ్ ఒకటి, సెకండ్ ప్రైజ్ విద్యార్థులు ప్రణవి, మూడవ బహుమతి తీక్షన్ తేజ్, హాసిని, నాల్గొవ బహుమతి రిజిత, ఐదవ బహుమతి స్నేహితలకు రాగా 103కన్సోలేషన్, 8మందికి స్పెషల్, 221మందికి గోల్డ్‌మెడల్స్ వచ్చినట్లు తెలిపారు. పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య, డిజిఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, పార్వతి, కృష్ణగౌతమి, డీన్ నరేష్, లక్ష్మినారాయణ, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## అభయహస్తం కాదు ప్రజలపాలిట భస్మాసుర హస్తం

**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**

బయ్యారం,ఏప్రిల్8,ప్రభాతవార్త:



మండలంలోని నామలపాడు పంచాయతీకి చెందిన ఆదివాసి గూడెంలో ప్రజలను ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలతో కాంగ్రెస్ ప్రభుత్వం బురిడి కొట్టించిందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని నామలపాడు ఆదివాసి గూడెంలో ప్రజలను కలసి మాట్లాడారు. 2025జనవరి26 గణతంత్ర దినోత్సవం రోజున 115మంది లబ్ధిదారలకు ఇండ్ల మంజూరు పత్రాలను అందించి సర్వే చేయించి మరల ఇస్తామని మాయమాటలు చెప్పి మంజూరు పత్రాలు వెనక్కి తీసుకొని కేవలం 15మందికి మాత్రమే మంజూరు అయ్యాయని అనడం విడ్డూరంగా ఉందన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ అన్ని చెప్పి ఇళ్లూ మంజూరైయ్యాయని అనడంతో లబ్ధిదారులు కొత్త ఇళ్లు వస్తుందని పాత ఇళ్లను కూల్చివేసుకోవడం జరిగిందని ఇప్పుడు బాత్‌రూంలలో తలదాచుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ గ్రామంలో 86మంది లబ్ధిదారులు రేషన్‌కార్డు మంజూరుకు అర్హత ఉన్నా కేవలం ఆరుగురికి మాత్రమే మంజూరు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు అని మండిపడ్డారు. కేవలం మాటలకే పరిమితమై ప్రజల పాలిట ఆపన్నహస్తం అని చెప్పుకొని నేడు వారి పాలిట భస్మాసుర హస్తం లాగా కాంగ్రెస్ నాయకులు పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్, సత్యనారాయణ, మురలీకృష్ణ, శరత్‌బాబు, ఏనుగుల ఐలయ్య, వజ్జ భద్రయ్య, పొడుగు సుగుణ, బానోత్ లక్ష్మణ్, వెంకన్న, శ్రీను, సంపత్, కీర్తి ఉదయ్, గణేష్, రాజేష్, వీరన్న, మమత, జగన్, వెంకన్న, సంపత్, అనిల్, రాజేష్, రామన్న, నవీన్, దేవకి, మహేష్, రేఖన్న, రేవంత్‌నాయక్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ గులాబి పార్టీదే

**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్**

బయ్యారం,ఏప్రిల్8,ప్రభాతవార్త:



రాష్ట్రంలో భవిష్యత్ గులాభిపార్టీదేనని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ అన్నారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ 25వ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం బయ్యారంలో మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బయ్యారం మండలం అన్ని గ్రామపంచాయతీల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని సూచించారు. రజతోత్సవ సభకు వచ్చే ముందు ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ, మురళీకృష్ణ, శరత్‌బాబు, ఏనుగుల ఐలయ్య, భద్రయ్య, సుగుణ, లక్ష్మణ్‌నాయక్, వెంకన్న, శ్రీను, సంపత్, కీర్తి ఉదయ్, అనిల్, రాజేష్, రామన్న, దేవోకి, నవీన్, మహేష్, వికాస్, రేఖన్న, రేవంత్‌నాయక్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది బిజెపి పార్టీనే

బయ్యారం,ఏప్రిల్8,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి పార్టీనేనని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాంచందర్‌నాయక్ అన్నారు. మంగళవారం నంబూరి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మోడి ప్రభుత్వం అన్ని వర్గాలకు అనుకూలంగా పనిచేస్తూ ప్రపంచ దేశాల మన్ననలు పొందారన్నారు. గ్రామగ్రామాన బూతస్థాయిలో బిజెపి పార్టీని తీసుకపోవాలని పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. వారంరోజుల పాటు బిజెపి పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు గ్రామగ్రామాన నిర్వహించి పార్టీ సభ్యత్వాలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, నాయకులు చంద్రయ్య, రామారావు, శ్రీనివాస్, ఉపేంద్ర, వీరబాబు, అక్షయ్ రవిరాథోడ్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రహదారికి అడ్డంగా విరిగిపడ్డ భారీ వృక్షం

బయ్యారం,ఏప్రిల్8,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలో రాత్రి సమయంలో వీచిన ఈదురు గాలులకు పాఖాల బ్రిడ్జి సమీపంలో ఇల్లందు – మహబూబాబాద్ ప్రధాన రహదారిపై భారీ వృక్షం రహదారికి అడ్డంగా విరిగిపడింది. వెంటనే స్పందించిన బయ్యారం ఎస్సై తిరుపతి తన సిబ్బంది విజయ్, మోహన్, కిరణ్‌లతో కలసి రోడ్డుకు అడ్డంగా పడ్డ వృక్షాన్ని తొలగించి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. రాత్రి సమయంలో పోలీసులు చేసిన మంచిపనికి పలువురు అభినందించారు.

## పదవి పూర్తి అయినా ప్రజలపై మమకారం తగ్గలేదు

**-ప్రజల సమస్యే నా సమస్య**

**-మాజీ కౌన్సిలర్ అజయ్‌సారథి**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్8,ప్రభాతవార్త:



వార్డు కౌన్సిలర్‌గా పదవికాలం పూర్తి అయినా ప్రజలపై మమకారం తగ్గకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారం దిశగా కృషిచేస్తున్న నాయకుడు మాజీ కౌన్సిలర్ అజయ్‌సారథి. రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి పట్టణంలోని పలు చెట్లు, విద్యుత్ స్థంభాలు నెలమట్టం కావడంతో వెంటనే స్పందించి స్థానిక 9పోర్షన్ ప్రాంతంలో సోమవారం రాత్రి 10గంటల సమయంలో విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి ఇండ్లపై పడ్డ చెట్లు, విద్యుత్‌స్థంభాలను తొలగించేలా చేశారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరణ చేయించడమే కాకుండా విరిగిన విద్యుత్ స్థంభాల స్థలంలో కొత్త స్థంబాలు ఏర్పాటు చేయించి విద్యుత్ సరఫరా చేయించారు. అంతేగాకుండా నెలకొరిగిన చెట్లను మున్సిపాలిటి అధికారులతో మాట్లాడి వారిని పిలిపించి రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్లను తొలగించి పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కృషిచేశారని పలువురు అజయ్‌సారథిని అభినందించారు. పదవి కాలం పూర్తి అయినా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తనదైన శైలిలో సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న అజయ్‌సారథిని పట్టణ వాసులు నాయకుడు అంటే ఇలా ఉండాలని అతన్ని అభినందిస్తున్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయ నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్8,ప్రభాతవార్త:




వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లాశాఖ అధ్యక్షులుగా కొప్పుల శంకర్, ప్రధాన కార్యదర్శిగా చెడుపల్లి ఐలయ్య, కోశాధికారిగా సునిల్‌లు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ క్రీడల అభివృద్ధికి పాటుపడుతామన్నారు.

# అకాల వర్షం అపార నష్టం

నెల్లికుదురు,ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులకు చెందిన పంటలు మండలంలోని కురిసిన రాళ్ళతో కూడిన అకాల వర్షానికి నేటమట్టం కాగ వరి ధాన్యం రాలిపోయి తీవ్రనష్టం వాటిల్లింది.అదే విధంగా వర్షంతోపాటు వీచిన గాలి దుమారానికి మామిడి రైతుల మామిడి తోటల్లోని మామిడి కాయలు రాలిపోవడంతో చేతికొచ్చిన పంటలు గాలితో కూడిన వర్షంపాలు కావడంతో ప్రభుత్వం నష్టం పరిశీలించిన నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

నర్సింహులపేట : మండలంలోని సోమవారం వీచిన గాలివాన భీభత్సానికి మండల కేంద్రంతోపాటు మండలంలోని కొమ్ములవంచ, పడమటిగూడెం, రామన్నగూడెం గ్రామాల్లోని మామిడితోటల్లో చేతికొచ్చిన మామిడికాయలు పూర్తిగా రాలిపోయాయి,మండలంలోని పలు గ్రామాల్లో వరిపంట గాలికొరిగి నేలపాలయ్యింది.ప్రభుత్వం అదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

తొర్రూరు : మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని పలువురు రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.పూర్తి వివరాలలోకి వెళ్ళితే మండలంలోని హరిపిరాల చీకటాయపాలెం చెర్లపాలెం గ్రామాలలో కురిసిన రాళ్ళ వర్షానికి మామిడి తోటలు,మొక్కజొన్న,వరిపంట,వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయామని రైతులు తెలిపారు.హరిపిరాల గ్రామానికి చెందిన రైతు సురేష్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ వర్షంతో కోతకు వచ్చిన మామిడికాయలు అమ్ముకునే సమయంలోనే ఈ అకాల వడగండ్ల వానతో మామిడికాయలు రాలి కిందపడడంతో తీవ్రంగా నష్టపోయామని రైతు తెలిపారు.ప్రభుత్వ అధికారులు వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులు తక్షణమే స్పందించి నష్టపోయిన మామిడి పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరారు.అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు రైతుల యొక్క దీనస్థితిని ఆలోచించి పంటనష్టపరిహారం ఇప్పించే విధంగా కృషి చేయాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కూన వెంకన్న,మధు రైతులు మాట్లాడుతూ తమకున్న 5 ఎకరాల భూమిలో వరి పంట సాగు చేసి తీర పంట చేతికి వచ్చే సమయంలోనే వర్షానికి పంట మొత్తం నేలమట్టం కావడంతో వడ్లు మొత్తం రాలిపోయాయని తమ బాధను వ్యక్తం చేశారు.పెట్టిన పెట్టుబడి కూడ రాకుండా నష్టపోయామని ప్రభుత్వం తమ దీన స్థితిని చూసి రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు, రాఘవులు, అబ్బాస్, సోమయ్య, రామ్మూర్తి,వెంకన్న,పలువురు రైతులు పాల్గొన్నారు.



గ్రామ వ్యవసాయ అధికారి మానసను వివరణ కోరగా ఉన్నతధికారుల ఆదేశాల మేరకు నష్టపోయిన రైతుల పంటపోలాలను పరిశీలించి రిపోర్ట్‌ను పంపియడం జరుగుతుందని తెలిపారు.రైతులు తమ నష్టపోయిన పంట వివరాలను నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.నష్టపోయిన ప్రతి పంట పోలాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.

## ఆటో బోల్తా,విద్యార్థులకు గాయాలు

నెల్లికుదురు,ఏప్రిల్ 8, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మోడల్‌స్కూల్‌కు చెందిన మండలంలోని ఎర్రబెల్లిగూడెంనకు 15మందితో విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటో మంగళవారం నెల్లికుదురు,తొర్రూరు క్రాస్‌రోడ్డు రామకృష్ణ స్కూల్ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది.కాగ అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు విద్యార్థులకు గాయాలైనట్లు సంఘటన స్థలంలోని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.గాయాలైన విద్యార్థులకు మండల కేంద్రంలోని పిహెచ్‌సికి తరలించగా,అందులో ఒక్కరిని డాక్టర్ సిఫారస్ మేరకు మహబాద్ ఏరియా అస్పత్రికి తరలించారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలపై ఎంపీడీవో కార్యాలయంలో వినతి

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 8

పంచాయతీ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వేతనాల చెల్లింపు ల ప్రక్రియలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా పంచాయతీ కార్మికుల ఉపాధ్యక్షులు బండ్ల అప్పి రెడ్డి అన్నారు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్మికులతో కలిసి పలు సమస్యలపై జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ఉద్యోగుల మాదిరిగానే గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో ఉద్యోగుల కుటుంబాలలో సంతోషం వెల్లి విరిసింది కానీ రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంతో పంచాయితీ కార్మికులు తీవ్ర నిరాశకు గురయ్యారని ఎప్పటి మాదిరిగానే జీతాల కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచి పిఎఫ్ సదుపాయం కల్పించాలని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనియెడల ఏప్రిల్ 19 నుండి ఎప్పుడైనా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక మెరుపు సమ్మెకు దిగుతామని నోటీసులు అందజేశారు మండల పంచాయతీ కార్మికుల అధ్యక్షుడు బొల్ల రాములు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, యాగలక్ష్మి మ్మ, ఎల్లయ్య, బిక్షం సుగుణ, సోమక్క ,యాకయ్య పలు గ్రామాల పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## గంగాభవాని జాతరను విజయవంతం చేయాలి

మరిపెడ,ఏప్రిల్8,ప్రభాతవార్త:



ఈ నెల 20,21,22తేదీల్లో నిర్వహించే గంగాభవాని జాతరను విజయవంతం చయాలని గంగాభవాని ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు రామసహాయం సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం తానంచర్ల గ్రామంలో వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే గంగాభవాని జాతరకు ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, సూర్యాపేట జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందాలన్నారు. ఆలయ స్థల దాతలు రామసహాయం రంగారెడ్డి ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ ఎంపి కవిత ఆలయ అభివృద్ధికి సహకారం అందించారని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్‌ల సహకారం తీసుకొని గ్రామపెద్దలు, భక్తుల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. గతంలో నిర్వహించిన విధంగానే రాజకీయ ఫ్లెక్సీలు, ప్లాస్టిక్ వాడకం నిషేధించామన్నారు. ఈ సమావేశంలో రామసహాయం ఆనందరెడ్డి, అజిత్‌రెడ్డి, వాసంశెట్టి రమేష్, నరేష్‌రెడ్డి, ముకేష్, రామన్న, శ్రావణరెడ్డి, సోమన్న, వెంకన్న, సీత, వీరభద్రం, అంజి, రవి, భగవంతాచారి, రామన్న, వీరారెడ్డి, వెంకన్న, గణేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులను హరిస్తున్న బిజెపి

కురవి,ఏప్రిల్8,ప్రభాతవార్త:

కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన హక్కులను హరిస్తుందని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం అన్నారు. ఏఐసిసి ఆదేశాలు, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని రాజోలు గ్రామంలో జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, బండి శ్రీనివాస్, రజనికాంత్, బాలగాని శ్రీనివాస్, అవిరే మోహన్‌రావు, చిన్నం గణేష్, అనిల్, దయ్యాల శ్రీధర్, దామోదర్, విష్ణువర్ధన్, వెంకన్న, ప్రసాద్, మల్లారెడ్డి, గోవర్ధన్, వెంకటేష్, సోమిరెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గ్రామాన్ని అదర్శవంతంగా తీర్చిదిద్దుతా

నర్సింహులపేట,ఏప్రిల్ 8, ప్రభాతవార్త



డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డా.రామచంద్రునాయక్ సహకారంతో మండలంలోని పడమటిగూడెం గ్రామాన్ని అదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామపార్టీ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య అన్నారు.మంగళవారం గ్రామంలో ఎమ్మెల్యే అదేశాల మేరకు రూ.10లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహబుబ్‌పాష, యాకయ్య, ప్రభాకర్,సురేష్ గౌడ్, మధు,రాములు,సోమయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో వివాహిత మృతి

చిన్నగూడూరు,ఏప్రిల్8,ప్రభాతవార్త



చిన్నగూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని రామచంద్రుతండాకు చెందిన భాదావత్ అఖిల(23) సోమవారం రాత్రి గాలివాన సమయంలో ఇంట్లో వంట చేస్తుంది. రేకులమీదు ఉన్న వంటక్లాత్ తీస్తున్న క్రమంలో రేకులు తగలగానే షాక్ గురై కిందపడగా గమనించిన బంధువులు మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు పెర్కొన్నారు. మృతురాలికి రిత్యాన్, రిత్విక్ ఇద్దరు కుమారులు ఉన్నారు. తల్లిని కొల్పోయిన చిన్నరులను చూసి తండావాసులు శోకసంద్రంలో మునిగారు.

## పేదల పక్షాన నిలబడ్డ ఏకైక పార్టీ కాంగ్రెస్

చిన్నగూడూరు,ఏప్రిల్8,ప్రభాతవార్త

మొదటి నుండి పేదల పక్షనా నిలబడ్డ ఏకైక జాతీయ పార్టీ కాంగ్రెస్‌పార్టీ అని డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని గుండంరాజుపల్లి, పగిడిపల్లి గ్రామాల్లో మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహనీయుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించగా సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నాడు దేశంలో నూతన టెక్నాలజిని తీసుకొచ్చారని అదే స్ఫూర్తితో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పలు ఐటి కంపెనీలు తీసుకొస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మూల సునితామురళీధర్‌రెడ్డి, వీరన్న, బిక్కు, బిక్షపతి, రాజేందర్‌రెడ్డి, గంధసిరి ఉపేందర్, సుధాకర్, జహంగి, రాజు, గంగన్న, వెంకన్న, గ్రామఅధ్యక్షుడు రంజిత్‌రెడ్డి, రమేష్, యాకన్న, కిరణ్, శ్రీను కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



# లేచిన పైకప్పు రేకులు...విరిగిన విద్యుత్ స్థంభాలు

## హడలెత్తించిన గాలిదుమారం.. నేల రాలిన మామిడి

*గూడూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి సంభవించిన గాలిదుమారం హడలెత్తించింది. సుమారు గంటన్నరపాటు ఉరుములు, మెరుపులతో బలంగా వీచిన గాలులకు కొన్ని గ్రామాల్లో నివాసగృహాలకు పైకప్పులుగా ఉన్న రేకులు గాలిపటాల్లా ఎగిరి దూరంగా పడి ధ్వంసంకాగా పలు చోట్ల చెట్లు విరిగి విద్యుత్‌లైన్లపై పడడంతో పది విద్యుత్ స్థంభాల వరకు విరిగిపోయినట్లు సమాచారం. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలోని ఎహెచ్ఎస్ వద్ద విద్యుత్‌లైన్‌పై చెట్టు విరిగి పడడంతో గంటన్నర పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి పట్టణం అంధకారంలో ఉండిపోయింది. గాలిదుమారం కారణంగా మండలంలోని కొన్ని సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేసారు. ఆ తర్వాత అంతరాయం ఏర్పడిన చోట విద్యుత్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు. బలంగా వీచిన గాలిదుమారానికి అయోధ్యాపురం, పొనుగోడు, అప్పరాజుపల్లి, కొల్లాపురం ప్రాంతాల్లో మొత్తం పది విద్యుత్‌స్థంభాలు విరిగిపోగా కొన్ని సింగిల్‌ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు కూడా దెబ్బతిన్నట్లు స్థానిక విద్యుత్ అధికారులు తెలిపారు. అదేవిధంగా దామరవంచ శివారు లక్ష్మీతండాలో భూక్య శ్రీనుకు చెందిన ఇంటి కప్పుగా ఉన్న రేకులు మొత్తం అమాంతంగా లేచి పక్కకు పడిపోయాయి. అప్పరాజుపల్లిలో పెసరి శ్రీకాంత్‌కు చెందిన ఇంటి కప్పు రేకులు కూడా గాలికి లేచి దూరంగా పడి మొత్తం పగిలిపోయాయి. జగన్నాయకులగూడెంలో రెండు ఇళ్లు, దుబ్బగూడెంలో మూడు ఇళ్లు, జంగుతండాలో ఒక ఇల్లుకు పైకప్పుగా ఉన్న రేకులు గాలికి ఎగిరిపడినట్లు సమాచారం. గాలిదుమారానికి తోడు వర్షం లేకపోవడంతో వరి, మక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లలేదు. దీంతో రైతులు, వ్యవసాయాధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా మామిడి తోటల్లో గాలికి కాయలు రాలి పడి నష్టం జరిగింది. దీనిపై ఉద్యానవనశాఖ అధికారులు బుధవారం పరిశీలన చేయనున్నట్లు తెలిసింది.









## అకాల వర్షంతో పంటలు ఆగమాగం

### గాలికి లేచిన రేకులు తగిలి గాయాలు

*కేసముద్రం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

కేసముద్రం మండలంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షం జనజీవనాన్ని ఆగమాగం చేసింది. రైతన్నలకు నష్టాన్ని మిగిలించింది. గాలిదుమారానికి లేచిపోయిన ఇళ్ల పైకప్పు రేకులు పలువురిని గాయాలపాలు చేసాయి. వడగళ్లతో కూడిన అకాల వర్షం కారణంగా రైతులు కష్టపడి పండించిన పంటలు పాడైపోయిన తీరు వారిని కంటతడి పెట్టించింది. ఇళ్ల పైకప్పులుగా ఉన్న రేకులు లేచిపోగా ఇళ్లల్లో ఉన్న నిత్యావసర సరుకులు ధ్వంసమయ్యాయి. రేకులు తగిలి పలువురికి గాయాలు కాగా ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. పంటలు నేలమట్టం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే తీరా అవి చేతికొచ్చే సమయానికి అకాలవర్షంతో నేలమట్టం కావడం తమను తీవ్ర నష్టానికి గురిచేసిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. మండలంలోని పలుచోట్ల మామిడితోటల రైతులు కూడా కాయలు రాలిపోవడంతో నష్టపోయారు.



## జూనియర్ లెక్చరర్ గా ఎంపికైన టీచర్ రాంబాబుకు సన్మానం

*కొత్తగూడ ఏప్రిల్ 08 ప్రభాత వార్త*

ఇటీవల విడుదలైన జూనియర్ లెక్చరర్ పోస్టుల ఫలితాలలో పోగుళ్లపల్లిలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా విధుల నిర్వహించిన మ్రరి రాంబాబు ఎంపిక కావడం తెలిసి మంగళవారం ఎమ్మార్సీ లో మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీ ్మనారాయణ ఆయనను సన్మానించారు. 2006 డిఎస్సీ లో తొలిసారిగా ఎస్జీటీ గా ఎంపిక అయి మ్రరిపల్లి(లక్నెపల్లి) ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తించారు. పట్టుదలతో 2012 డీఎస్సీలోనూ సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా ఎంపిక కాబడి, అపరాజుపల్లి, జల్లి జెడ్పీ పాఠశాలలలో విధులు నిర్వర్తిస్తూనే జీవో 317 లో భాగంగా పోగుళ్లపల్లి జెడిపిపి పాఠశాలకు బదిలీ అయినారు. తన ఆశయం ఉన్నతోద్యోగం కోసం... కష్టపడే తత్వం కలిగిన రాంబాబు గారు గ్రూప్ 2, జూనియర్ లెక్చరర్ కోసం అవిరళంగా చదివారు. 2025 జె. ఎల్. ఫలితాలలో ఎకానమిక్స్ లెక్చరర్ గా ఎంపిక కాబడి ఏటూరునాగారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియామకం అయినారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కొత్తగూడ విద్యాధికారి లక్ష్మీ ్మనారాయణ రాంబాబు



గారిని ఎమ్మార్సీలో శాలువ, తన స్వరచన ఆదియోధులు పుస్తకం బహుకరించడంతో పాటు ప్రత్యేకంగా ఇప్పపువ్వ లడ్డు తినిపించారు. ఈ కార్యక్రమంలో హిందీ టీచర్ కొమురయ్య, సీ ఆర్పీ వెంకన్న పాల్గొన్నారు




## మోడీ మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం.

### సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం సదానందం,వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి

### ఆర్ఎస్ఎస్ బిజెపి మత రాజకీయాలను వ్యతిరేకిస్తూ హనుమకొండ కలెక్టరేట్ లో మెమోరాండం సమర్పణ

*ఏప్రిల్ 8, ప్రభాతవార్త సుబేదారి :*

ఆర్ఎస్ఎస్, బిజెపి కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలనీ, బుధవారం "అఖిలభారత నిరసన దినంగా" పాటించాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జాతీయ కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మోదీ మతోన్మాద చర్యలను నిరసిస్తూ హనుమకొండ కలెక్టరేట్ లో డి ఆర్ వో వై జగన్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండ కలెక్టరేట్ ముందు కేంద్ర ప్రభుత్వ మతోన్మాద ఫాసిస్టు విధానాలు నశించాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, నూతన వ్యవసాయ చట్టాన్ని రద్దు చేయాలని, నూతన విద్యా విధానాన్ని రద్దుపరచాలని, డీ లిమిటేషన్ ను వ్యతిరేకించాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం సదానందం,వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి లు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలందరూ అనేక సమస్యలతో సతమతమవుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం మత ఉన్మాద,విద్వేషాలను ప్రచారం చేస్తుందన్నారు. దేశంలో మతోన్మాద బ్రాహ్మణీయ మనువాద రాజ్య స్థాపనే ధ్యేయంగా విద్య ,పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు తీసుకు వస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకు,కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 లేబర్ చట్టాలను, 4 లేబర్ కోడ్ లుగా కుదించారన్నారు. దేశంలో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీ కేంద్రంగా జరిగిన రైతు ఉద్యమానికి తలవంచిన మోడీ ప్రభుత్వం,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని తీసుకొస్తామని ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించడమే కాకుండా, అవే చట్టాలను దొడ్డిదారిన అమలు చేయడానికి నూతన వ్యవసాయ ముసాయిదా పేరిట మళ్లీ తీసుకువస్తూ దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థి యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రోడ్డున పడుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక, డీలిమిటేషన్ పేరుతో దక్షి ణాది రాష్ట్రాల్లో సైతం మత ఘర్షణలు సృష్టించేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపి సంఘ పరివార్ శక్తులు కుట్రలు పన్నుతున్నాయని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వస్ఫూర్తికి, దేశ లౌకిక వ్యవస్థ మనుగడకు, రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులకు ప్రమాదకరంగా మారుతున్న ఆర్ఎస్ఎస్, బిజెపి కేంద్ర ప్రభుత్వ మతోన్మాద ఫాసిస్టు విధానాలను ప్రజలందరూ ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్ ,జిల్లా నాయకులు మైదం పాణి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, టి.యు.సి.ఐ. వరంగల్ జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు, ఏ.ఐ.యు.కె.ఎస్. జిల్లా నాయకులు ధార లింగన్న, కత్తుల కొమరయ్య, సతీష్,అంకుష్,మాస్ లైన్ డివిజన్ నాయకులు బుచ్చన్న, జవహర్ లాల్, మల్లేష్, సింగన బోయిన కట్టయ్య, స్వరూప, సరోజన, సంతోష, ఇంద్ర, మరియా, కొడెం మమత, ధార రాధమ్మ, ఎర్రోళ్ల లక్ష ్మమ్మ, రమ తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పదిలక్షలు విలువ చేసే గంజాయి పట్టివేత

నల్లబెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న పదిలక్షల విలువ చేసే గంజాయిని పట్టుకున్న సంఘటన మండలంలోని నారక్కపేట జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. నర్సంపేట గ్రామీణ సీఐ సాయిరమణ కథనం ప్రకారం పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారం సోమవారం సాయంత్రం మండలంలోని నారక్కపేట స్టేజి జాతీయ రహదారిపై నల్లబెల్లి ఎస్ఐ వీ.గోవర్ధన్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టగా నర్సంపేట వైపు నుండి ములుగు వైపుగా వస్తున్న వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక ఆడ, మొగ వ్యక్తి కొద్ది దూరంలో బ్యాగులతో నిలబడి ఉన్నారని ఈ నేపథ్యంలో వారు పోలీసులను చూసి పారిపోతుండగా వారిద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా గంజాయిని తరలిస్తున్నామని పేర్కొన్నట్లు నిందితులు తెలిపారు. నిందితులు భాదర్గే ప్రవీణ్‌శివ, నిందితురాలు వర్షశంబాజీకాటే వీరిరువురు ముంబాయి కుర్ల జిల్లా మహారాష్ట్రకు చెందిన వారుగా పేర్కొన్నారు. వీరివద్ద నుంచి సుమారు యాబైకిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వీటి విలువ సుమారు పదిలక్షల పైన ఉంటుందన్నారు. చట్టవ్యతిరేకంగా ఇలాంటి సంఘటనలకు పాల్పడిన ఎంతటి వారిపైన పోలీస్ శాఖ ద్వారా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయి స్మగ్లర్లను చాకచక్యంగా పట్టుకున్న స్థానిక ఎస్ఐ వీ.గోవర్ధన్‌తో పాటు సిబ్బందిని గ్రామీణ సిఐ సాయిరమణ అభినందించారు.



## ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు

-ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, సహకార, వ్యవసాయ, డిఆర్డీఏ, తూనికలు కొలతలు, కార్మిక శాఖల అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పిఏసిఎస్, ఐకెపికి కేటాయించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాలని సూచించారు.ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం కొనుగోలు



కేంద్రాలుమహిళా సమాఖ్యలకుకేటాయించాలని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామ సమాఖ్యలకు ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పనకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయాల్లో పాటించాల్సిన నియమ, నిబంధనల యొక్క బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులకు నగదు చెల్లింపు కొరకు కొనుగోలు వివరాలు ఎప్పటి కప్పుడు ట్యాబ్‌లలో నమోదులు చేయాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం విడి విడిగా కొనుగోలు చేయాలని, గుర్తించడానికి వీలుగా మార్కింగ్ చేయాలని సూచించారు. సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లింపు ఉంటుందని తెలిపారు. అన్ని కేంద్రాల వివరాలు యాప్ లో రిజిస్టర్ చేయాలన్నారు. ధాన్యం వచ్చిన సెంటర్లలో ఏఈఓలచే టోకెన్ తీసుకొని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ౹, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాములు, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ ఏడి కనక శేఖర్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత, సహాయ కార్మిక శాఖ అధికారి వినోద, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలి

- రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలుసూచనలు చేశారు. అలాగే రాజీవ్ యువవికాసం పథకంలో ఇప్పటివరకు స్వీకరించిన ఆన్‌లైన్ దరఖాస్తుల విషయాలపై ఆరా తీశారు. జిల్లాలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కింద వచ్చిన దరఖాస్తుదారుల భూముల పరిశీలనను వేగంగా చేపట్టాలని, అభ్యంతరాలు లేని వాటికి త్వరితగతిన ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ రాయితీని వినియోగించుకునేలా




దరఖాస్తుదారులకు చరవాణి ద్వారా మరోసారి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెలాఖరు వరకు రాయితీ గడువును పెంచినందున దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ కింద పూర్తిస్థాయి రుసుములు చెల్లించి, భూముల క్రమబద్ధీకరణ చేసుకోవాలని కోరారు. ఈ మేరకు రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు.

**- లబ్ధిదారులు రాజీవ్ యువ వికాసపథం సద్వినియోగంచేసుకోవాలి..:** రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) ఉంటే ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని కలెక్టర్ వెల్లడించారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువవికాసం పథకాన్ని నూతనంగా ప్రారంభించిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థికపరిస్థితిని మెరుగుపరుచుకోవాలని, యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి గల వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని, అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను మునిసిపల్, ఎంపిడిఓ కార్యాలయల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలోనూ అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఎస్సీడీఓ విక్రమ్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, టీపీఎస్ ప్రశాంతి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాత బకాయిలు వెంటనే చెల్లించాలి

మరిపెడ,ఏప్రిల్8,ప్రభాతవార్త:



గత ఆరు నెలల నుండి గ్రామపంచాయతీ ఉద్యోగులు, హెల్పర్లకు వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె జానీమియా, అలువాల యాదగిరిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపిఓ సోమ్లానాయక్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు బడ్జెట్ కేటాయింపులు చేసి గ్రీన్‌కార్డు ద్వారా ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ల విధానాన్ని రద్దు చేయాలన్నారు. మృతిచెందిన కార్మికులకు రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ 5లోలు ఇవ్వాలని, గత ఎన్నికల్లో పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామిలను అమలు చేయాలని కోరుతు సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, యాకుబ్, శ్రీనివాస్, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ కార్పొరేషన్లలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, ఈబీసీ, మైనార్టీ, క్రైస్తవ మైనారిటీ కార్పొరేషన్లలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నల్లబెల్లి ఎంపిడివో కార్యాలయ సూపరిండెంట్ అభిద్‌అలీకి వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్ వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి అవకాశాలు పొంది. ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయగలుగుతారన్నారు. గుండారపు రమేష్, గోనె నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా జలదానం గొప్పది

మరిపెడ,ఏప్రిల్8,ప్రభాతవార్త:

అన్ని దానాల్లోకెల్లా జలదానం గొప్పదని మరిపెడ మాజీ వైస్ ఎంపిపి గాదె అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో జనవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన వికాస సేవలు అభినందనీయమన్నారు. అనాథ వృద్ధులు, అనాథ పిల్లలు, దివ్యాంగులకు




మహిళా సాధికారిత పలు సేవా కార్యక్రమాల్లో జనవికాస ముందుంటుందన్నారు. వచ్చిపోయే బాటసారులకు ఎవరు మంచినీరు ఇస్తారని ఎదురుచూడకుండా దాహార్తిని తీర్చడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ఉమేష్, అనంతుల లక్ష్మినర్సు, కృష్ణ, బిక్షం, చిట్యాల వెంకన్న, అలువాల వెంకన్న, మహేష్, రాంరెడ్డి, శ్రీలక్ష్మి, పద్మ, ఉమ, స్వప్న, హేమలత, రాజేశ్వరి, శ్యామల, స్వరూప, సత్తెమ్మ, సుకన్య, స్వర్ణలత, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం జిల్లా కార్యదర్శిగా రమేష్

చెన్నారావుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు నర్సంపేట ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ చేతుల మీదుగా మంగళవారం నియామకపు పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి సహకరించిన వారికి కృతజ్ఞత తెలిపారు. అలాగే బీసీ సంక్షేమ సంఘం పటిష్టతకు తనవంతు కృషి చేస్తానన్నారు. సభ్యుల సహకారంతో నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్‌కుమార్‌యాదవ్, సంకటి శ్రీనివాస్‌గౌడ్, కందికొండ సదయ్య తదితరులు ఉన్నారు.

## ఈదురు గాలులకు దెబ్బతిన్న మామిడితోట

చెన్నారావుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



భారీగా ఈదురు గాలులు రావడంతో మండలంలో మామిడి తోటలకు నష్టం వాటిల్లింది. సోమవారం రాత్రి ఒక్కసారిగా పెనుగాలులు వీచాయి. దీంతో గ్రామ సమీపంలోని సాదు మధుసూదన్‌రెడ్డి సంబంధించిన మామిడితోట దెబ్బతినగా చేతికందిన కాయలన్ని నేలరాలాయి. ఈ గాలులతో తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నారు. అలాగే పలు గ్రామాల్లో గాలిబీభత్సానికి చెట్లు విరుగగా వరి పంట, మిరప పంటలు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగినప్పటికి సిబ్బంది అప్రమత్తమై తిరిగి సరఫరా కొనసాగించారు.

## నేడు అమీనాబాద్‌లో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

చెన్నారావుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు నేడు భూమిపూజ కార్యక్రమం ఉంటుందని ఎంపిడివో శ్రీవాణి తెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా వస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ముగ్గు పోసే కార్యక్రమం ఉంటుంది కావున అర్హులైన లబ్ధిదారులు అందుబాటులో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ఈదురుగాలులకు నేలమట్టమైన బొప్పాయి

దుగ్గొండి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలో సోమవారం రాత్రి ఈదురుగాలులు సంభవించినందున ఉద్యానవన పంట మొక్కలు విరిగి నెలకొరగడం జరిగింది. అడవిరంగాపురం మండల కేంద్రం బొప్పాయి, అరటి తోటలను మంగళవారం నర్సంపేట ఉద్యానవన అధికారిని జ్యోతి తోటలను పరిశీలించారు. పంట నష్ట శాతాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికను అందిస్తామన్నారు.




## ముచినిపర్తి, చల్లగరిగ గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

చిట్యాల, ఏప్రిల్, 8 (ప్రభాతవార్త) :

రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రాత్రి భూపాలపల్లి నియోజకవర్గం లోని చిట్యాల మండలం ముచినిపర్తి, చల్లగరిగ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామస్తులు, మహిళలు కుంకుమ బొట్టు పెట్టి, శాలువాలు కప్పి, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ముచినిపర్తి నుండి చల్లగరిగ బస్టాండ్ సెంటర్ వరకు పాదయాత్ర సాగింది. అనంతరం అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, బాపూ, అంబేద్కర్, భారత రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. మన దేశ రాజ్యాంగం



అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమయ్యారని దుయ్యబట్టారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమనీ స్పష్టం చేశారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందనీ మండిపడ్డారు.అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని, అర్హులై ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గత పదేళ్ల నుండి నిరుపేదలకు గత ప్రభుత్వం ఇళ్లను ఇవ్వకుండా మోసం చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ పాదయాత్రలో ఎమ్మెల్యే వెంట మండలం అధ్యక్షుడు గూట్ల తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, నాయకులు సంపత్, కొమురయ్య, కిష్టయ్య, అనిల్, మార్కండేయ, రాజమోళి, బుర్ర శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుమతులు అందుకుంటున్న దృశ్యం

దుగ్గొండి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త




క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని దుగ్గొండి ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ దాసునాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం స్పార్క్ టెక్నోస్కూల్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందన్నారు. కరాటే ఆటలతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందన్నారు. క్రీడలతో క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. కరాటేలో విద్యార్థులు ప్రతిభను కనబర్చిన వారికి బెల్టులను ప్రధానం చేశారు. ఎల్లో 12మంది, ఆరెంజ్ 3, గ్రీన్ 10, పర్‌పుల్ 1, బ్లాక్ బెల్టు 1లను అందజేశారు. ఈ కార్యక్రమంలో షాటోకాన్ కరాటే చైల్డ్ స్టేట్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, పోలీస్ అకాడమి ట్రేనర్ పి.సురేష్, వరంగల్ సీనియర్ కరాటే మాస్టర్లు రవి, ఎల్.సుమన్, కే.వీరేందర్, కరాటే మాస్టర్ దుద్దె నవీన్, స్పార్క్ టెక్నో స్కూల్ చైర్మన్ పోతరాజు రవి, ప్రిన్సిపాల్ పోతరాజు అనిత, డా.గుళ్లపెల్లి బిక్షపతి, బొటికె సుదర్శన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభించిన న్యాయవాది

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 8 - (ప్రభాతవార్త):

ప్రశాంతినగర్ మాజీ ఎంపీటీసీ ముక్కెర శిరీష ఆధ్వర్యంలో నూతనంగా రామచంద్ర బాలికల ఉన్నత పాఠశాల పక్కన ఐటెక్ ప్లస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కంప్యూటర్ సెంటర్‌ను సీనియర్ న్యాయవాది జీవీకే మనోహర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మాజీ జెడ్పీటీసీ వసంతక్క, మేరెడ్డి జనార్దన్‌రెడ్డి, గుండపనేని సతీష్, అశోక్‌నగర్ కాలనీ మాజీ సర్పంచ్ నరేష్, వార్డు మెంబర్ చలమల శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీపై సమీక్ష సమావేశం

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 8 - (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీపై సమీక్ష సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జోర్దార్ ప్రతినిధి:భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ గారి అధ్యక్షతన సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీ వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. భాస్కర్, డీఎస్పీ రామ్మోహన్, ఫుడ్ సేఫ్టీ డెసిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ వి.మధు వరుణ్ అదేవిధంగాకె. ఉషారాణి మరియు నాగ బండి రమేష్ ఆదేశాల మేరకు వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యాం కుమార్, ఎస్. సంపత్ కుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆహార భద్రతను మెరుగుపర్చడం, నాణ్యతను పెంపొందించడమే లక్ష్యంగా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాడిన వంట నూనెను కలెక్షన్ పాయింట్ల ద్వారా సేకరించి బయోగ్యాస్ ఉత్పత్తికి వినియోగించాలని సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ నివారణ, అత్యవసర వైద్య సేవల ప్రాధాన్యతపై స్పష్టమైన మార్గదర్శకాలను అధికారులకు అందించారు.చిన్నా మధ్యతరహా ఆహార వ్యాపారులకు వర్తించే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పూదరి శ్యాం కుమార్ మాట్లాడుతూ... ఎండాకాలంలో చిన్న పిల్లలు ఎక్కువగా వినియోగించే ఐస్‌క్రీమ్, జ్యూస్‌ల తయారీకి ఉపయోగించే ఐస్‌గడ్డల భద్రతపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## మొక్కలు నాటిన విశ్వామిత్ర

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 8 - (ప్రభాతవార్త):

పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్‌తో ప్రతీ రోజు మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర మంగళవారం రాష్ట్ర పన్నుల సహాయ కమిషనర్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఆవరణలో యూడీసీ సునీల్‌లో కలిసి మామిడి మొక్కలు నాటారు. చిన్నారి చేస్తున్న మహత్తర కార్యక్రమానికి అందరూ ఆదరించాలని, చేయూతనందించి చిన్నారిని ప్రోత్సహించాలని చెప్పారు.

# ముదిరిన ఎండలు

**భానుడి ప్రతాపంతో అల్లాడుతున్న జనం**

**చల్లని పానీయాలకు పెరిగిన గిరాకీ**

(పరకాల ప్రభాత వార్త)

ఎండలు మండిపోవడంతో జనం మాడలు మాడిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా మార్చి నెల నుంచి సూర్య ప్రతాపం మొదలైంది. ఈసారి మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో రానున్న రోజుల్లో పరిస్థితి ఎట్లా ఉంటుందోనని సామాన్యుడు బెంబేలెత్తుతున్నాడు. వేసవి కాలం మొదలవ్వడంతోనే ఎండలు మండిపోతున్నాయి. ప్రారంభదశలోనే ఇలా ఉంటే ఇకముందు ముందు మరెలా ఉంటాయోనని ప్రజలు భయపడుతున్నారు. ఉదయం 11 గంటల నుండి భానుడు తన ప్రతాపాన్ని చూపుతూ సాయంత్రం 5 గంటలకు గాని ఎండ తీవ్రత తగ్గడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు ఉదయం 11 దాటిందంటే బయటకు రావడానికి భయపడుతున్నారు. దాహార్తి విపరీతంగా పెరిగి, వేసవి తాపం నుండి ఉపశమనం పొందడానికి చల్లని పానీయాలైన నిమ్మరసం, చెరుకు రసం, సోడాలు, జ్యూస్ ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇండ్లలో వీటిని తట్టుకోలేక మట్టి కుండలు, కూలర్లు ఏసీలు వాడుతున్నారు. ఇప్పుడే భానుడు తన ప్రతాపాన్ని ఇంతలా చూపెడుతున్నాడంటే మే నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికే వడ దెబ్బలు తగిలి ఆస్పత్రుల పాలవుతున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి: వైద్యులు ఎండల తీవ్రత నుండి తప్పించుకోవడానికి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. లేదంటే వడదెబ్బలు తగలడంతో పాటు డీ హైడ్రేషన్ వల్ల ప్రాణాలకు ముప్పుపొంచి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. వీలైనంత మట్టుకు చిన్నపిల్లలను, వృద్ధులను ఎండల్లోకి వెళ్లకుండా చూడాలని, దూరపు ప్రయాణాలు మానుకోవాలని, ఎక్కువ నీళ్లు, మజ్జిగ, అంబలి, నిమ్మరసం, సోడా వంటి పానీయాలు తీసుకోవాలని సూచించారు.



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుని పరామర్శ

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 8

ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గత కొన్ని రోజుల క్రితం హాస్పిటల్లో చేరి వైద్యం చేయించుకుని ఆరోగ్యంగా ఇంటికి తిరిగి వచ్చిన మల్లయ్యను కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్



నాయకులు, రాయపర్తి మండల పాదయాత్ర ఇంచార్జ్ అస్రాఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి బ్లాక్,అధ్యక్షులు హమ్యా నాయక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, మద్దెల వెంకన్న, ఉల్లెంగల నరసయ్య, అనిమిరెడ్డి,రాయపర్తి టౌన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, రాజు, తీరని ప్రవీణ్, రామారావు, నయీమ్, ఎలగందుల మురళి, అయితే కమలాకర్, నగేష్, పరామర్శించారు.

# గీత కార్మికులు రక్షణ కిట్లను ఉపయోగించుకోవాలి

పరకాల ఏప్రిల్ 8 (ప్రభాత వార్త)

కల్లు గీత కార్మికుల ప్రాణారక్షణకు అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాలను సద్వినియోగం చేసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిబుర్ర శ్రీనివాస్ గౌడ్,ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని కామారెడ్డి పల్లి గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గీత కార్మికులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గీతా కార్మికుల సంక్షేమం, రక్షణ కోసం కిట్లు అనేక విధాలుగా దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే నిత్యం ఏదోక చోట గౌడ కార్మికులకు ప్రమాదాలు సంభావిస్తున్నాయి. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రాణాలు కాపాడుకోవడానికి గౌడన్నలకు రక్షణ కవచం ఉపయోగం పడుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారులు , డిడి డైరెక్టర్ రామ్ రెడ్డి, రవి కుమార్, అందే రవి, రజిని కాంత్, భానుచందర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు మోడెం రాజేందర్ గౌడ్, గట్టు శ్రీధర్ గౌడ్, కారంగుల రవి గౌడ్, ట్రైనర్లు గునిగంటి బుచ్చి రాములు, తడక వేణు, కామారెడ్డి పల్లె గ్రామ సొసైటీ అధ్యక్షుడు చిర్ర సాంబయ్య గౌడ్, మాజీ సర్పంచ్, చిర్ర భద్రయ్య గౌడ్ గీతా కార్మికులు పాల్గొన్నారు.



# అఖిల భారత పద్మశాలి సంఘం మండల కమిటీ ఎన్నిక.

**పద్మశాలి జిల్లా ప్రచార కార్యదర్శిగా బాసని బాలకృష్ణ ఎన్నిక.**

శాయంపేట, ఏప్రిల్ 8,( ప్రభాతవార్త)

శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో అఖిల భారత పద్మశాలి సంఘ మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండ ల అధ్యక్షుడిగా వంగర సాంబ య్య,,ప్రధాన కార్యదర్శిగా సామల విజయ్, జిల్లా ప్రచార కార్యదర్శిగా బాసని బాలకృష్ణ, మండల యూత్ అధ్యక్షునిగా బాసని సాయి తేజ, గ్రామ యూత్ అధ్యక్షుడుగా గొట్టు ముక్కుల సుమన్ , మండల అధ్యక్షురాలుగా బాసని శాంత, గ్రామ అధ్యక్షురాలుగా దాసరి కల్పన, గ్రామ ప్రధాన కార్యద ర్శిగా బాసని రాణిని ఎన్ను కొని,రాష్ట్ర ,జిల్లా నాయకుల ఆధ్వర్యంలో అ



ఖిలభారత పద్మశాలి సంఘ నియామక పత్రాలు అంద జేశారు. ఈ కార్యక్ర మంలో హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బచ్చు ఆనందం,రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ ,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్ ,ఉపాధ్యక్షులు వెంగళ వేణు గోపాల్, మండల అన్ని గ్రామాల పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

పరకాల ఏప్రిల్ 8 (ప్రభాత వార్త)

ఈనెల 27న హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు మండలం నుండి పెద్ద ఎత్తున తరలివెల్లి విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు , మాజీవైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాలతో బహిరంగ సభ సందర్బంగా సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం అంటేనే ఉద్యమాల గడ్డ అని, నాటి తెలంగాణ పోరాటం నుండి నేటివరకు అడుగడుగునా బీఆర్ఎస్కు ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రత్యేక రాష్ట్ర సాధనలో, తెలంగాణ అభివృద్ధిలో బీఆర్ఎస్ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. 25 ఏళ్ల పార్టీ ఆవిర్భావ వేడుకలు పండుగలా నిర్వహించాలని కోరారు. బహిరంగ సభకు పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పరకాల మండలం నుండి 2500 మందిని బహిరంగ సభకు తరలించడంతరలిస్తామని అన్నారు. 27న బహిరంగ సభకు వెళ్లే ముందు అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి బయలు దేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన్ నాగయ్య, ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.



# రజతోత్సవ సభ పై రాజకీయాలు వద్దు.

**రజతోత్సవ భారీ బహిరంగ సభతో బిఆర్ ఎస్ కు పూర్వ వైభోగం .**

**అపోహాలను నమ్మొద్దు అన్ని పర్మిషన్లతోనే సభ నిర్వహణ .**

**బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తిక్**

ప్రభాత వార్త ఎల్కతుర్తీ

మండల కేంద్రములో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు ఈ సమావేశంలో మాట్లాడుతూ నీళ్లు ,నిధులు, నియామకాల,కోసము ఏర్పడిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి సుదీర్ఘ కాలము కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం 9 సంవత్సరాల పాటు కెసిఆర్ నాయకత్వంలో పాడిపంటలతో సమృద్ధిగా అభివృద్ధి చెందిందని ఎలాంటి నీటి కష్టాలు ఇబ్బందులు కలగాకుండా విద్య , వైద్యము ,పారిశ్రామిక రంగాలలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది అని తెలిపారు మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంకు 16 నెలల పరిపాలన నిండక ముందే రాష్ట్రంలో కరువు తొండవించిందని ఎద్దేవా చేశారు కరువు కష్టాలకు కాంగ్రెస్ పార్టీతో విడదీయరాని బంధం ఉందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనకు వరకు కరువు కష్టాలు కేరాఫ్ గా నిలిచిందని పేర్కొన్నారు 24వ వసంత పూర్తిచేసుకుని 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న తరుణంలో రైతులకు పర్యావరణ ప్రకృతికి ఇలాంటి విఘాతం కలిగించకుండా సభ నిర్వహణ ఏర్పాట్లు చేస్తుంటే జీర్ణించుకో లేని కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ద్రోవ పట్టించడం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఎటువంటి ఆటంకాలు సృష్టించిన సభ మరో కుంభమేళా తరహాలో జరగబోతుందని అన్నారు మళ్లీ అధికారంలోకి రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు

# అంజనేయ స్వామి అనుగ్రహం మనందరిపై ఉండాలి

**హనుమాన్ మాలధారణ స్వాముల అకుంఠిత దీక్షతో సంకల్పం నెరవరాలి**

**ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

పరకాల ఏప్రిల్ 8 (ప్రభాత వార్త)

ఆంజనేయ స్వామి అనుగ్రహముతో మన అందరిపై ఉండాలని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఆకాంక్షి ంచారు. మంగళవారం పట్టణ శివారులోని మల్లక్కపేట భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ మాలధారణ స్వాములకి బిక్షా కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హనుమాన్ దీక్ష అత్యంత పవిత్రంగా, అకుంఠిత దీక్షతో ఎంతో నియమ నిష్టలతో స్వీకరిస్తారన్నారు .అకుంఠిత దీక్ష ఫలించాలని, వారి సంకల్పం సిద్దించాలని స్వామిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తాంజనేయ స్వామి ఆలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో హనుమాన్ దీక్షా తీసుకున్న స్వాములకు అన్నదానం నిర్వహించడం సంతృప్తినిచ్చిందని అంజనేయులు అన్నారు. అనంతరం ఇటీవల దేవాలయ కమిటీ ఛైర్మన్ గా భాద్యతలు చేపట్టిన అంభీరు మహేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జగన్నాథాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

